


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 11 అక్టోబర్ 2025 16 పేజీలు





# కిం... కర్తవ్యం...

- ఎన్నికల వాయిదా.. బీసీ రిజర్వేషన్ల భవిష్యత్తు ఏంటి?
- హైకోర్టు స్టేతో నిలిచిన ఎన్నికల ప్రక్రియ
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ... చట్టపరమైన సవాళ్లు
- ప్రభుత్వం సుప్రీంకోర్టు వైపు అడుగులు వేస్తుందా?
- గవర్నర్, రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్న బిల్లులపై ఆందోళన
- ఎన్నికలు వాయిదా.. నాయకుల్లో నిరాశ, ప్రజల్లో అయోమయం
- సామాజిక న్యాయం పేరుతో రాజకీయ లెక్కలు
- ఎన్నికలు ఎలాగైనా జరగాలన్న పట్టుదలతో ప్రభుత్వం..??

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడడంతో రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనం మొదలైంది. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ఈ ఎన్నికలు చివరి నిమిషంలో ఆగిపోవడంతో ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో నిరాశ నెలకొంది. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం ఇప్పుడు చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రభుత్వం జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే విధించడం ఎన్నికల ప్రక్రియను నిలిపేసింది. నామినేషన్ల ప్రక్రియ మొదలైన తర్వాత ఎన్నికలను నిలిపివేయడంతో ఈ పరిణామం కొత్త చర్చకు దారితీసింది. 2లో



## ఏసీబికి పట్టుబడ్డ
# పంచాయతీ కార్యదర్శి

- 10 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబి అధికారులు

సూర్య గంగాధర



గంగాధర మండలం మధురానగర్ పంచాయతీ కార్యదర్శి అనిల్ ఓ బాధితుని నుండి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండ్ డెడ్ పట్టుబడ్డ సంఘటన. వివరాల ప్రకారం గంగాధర మండలం మధురనగర్ పత్తి కుంట పల్లికి చెందిన గంగాధర శ్రీ కాంత్-లాస్య ఇందిరమ్మ ఇల్లు కోసం లక్ష రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయగా నెల రోజులుగా బిల్లు మంజూరు చేయక పోవడం, బాధితురాలు నుండి పంచాయతీ కార్యదర్శి అనిల్ 10వేలు లంచం అడగడం శుక్రవారం లంచం తీసుకుంటుండగా ఏసీబి అధికారులు పట్టుకున్నారు. ఈసందర్భంగా ఏసీబి డియస్ పి విజయ్ కుమార్ మాట్లాడుతూ అధికారులు ఎవరైనా లంచం అడిగితె టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు.

# బిజెపి బి ఫామ్ ఇచ్చేది నేనే....!!

- కాంగ్రెస్ గందరగోల విధానాలతో హైకోర్టులో స్టే
- కాంగ్రెస్‌ను ప్రజలు " తూ " అంటున్నారు.
- బిసిలకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి
- మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ 2లో

సూర్య హుజురాబాద్





# యువకుడి దారుణ హత్య

- ప్లాను ప్రకారమా? అనుకోని విధంగానా?
- వ్యక్తి గత కారణాలతోనే...
- గోదావరిఖని ఏసీపీ మడత రమేష్

సూర్య సెంటినరీ కాలనీ

సెంటనరీ కాలనీలోని సింగరేణి సీటూ-200 క్వార్టర్‌లోని రామ గిరి మండల సమైక్య( సేర్ఫ్) కార్యాలయంలో శుక్రవారం కోట చిరంజీవి(38)అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. 8వ కాలనీ ప్రాంతంలోని న్యూ మారేడుపాకకు చెందిన కోట చిరంజీవి పోతన కాలనీలో మీసేవ నిర్వాహకుడు. ఉదయం మండల సమైక్య కార్యాలయం ప్రారంభం కాగానే, (మిగతా 2లో)

# కిం.. కర్తవ్యం...




**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

ప్రస్తుతం రెండు అవకాశాలు మాత్రమే కనిపిస్తున్నాయి. ప్రభుత్వం హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తుందా, లేక పాత రిజర్వేషన్ విధానంలోనే కొత్త నోటిఫికేషన్లు జారీ చేస్తుందా అనే ప్రశ్నలపై అధికార వర్గాల్లో చర్చ సాగుతోంది. ఏ దారిని ఎంచుకున్నా, ఎన్నికల నిర్వహణపై ప్రభావం పడటం ఖాయం అని అధికారులు అంచనా వేస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ప్రభుత్వం గత కొన్ని నెలలుగా నిరంతరంగా ప్రయత్నాలు చేసింది. మొదట అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందింది. ఆ తర్వాత ఆ బిల్లు గవర్నర్ వద్ద ఆగిపోవడంతో ఆర్డినెన్స్ రూపంలో తిరిగి పంపించింది. కానీ ఆర్డినెన్స్ కూడా ఆమోదం పొందకపోవడంతో ప్రభుత్వం జీవో ద్వారా అమలుకు దారితీసింది. ఆ జీవో ఆధారంగానే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయగా, అదే సమయంలో హైకోర్టు జోక్యం చేసుకుని స్టే విధించింది. దీంతో ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై సంక్లిష్ట దశలోకి ప్రవేశించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కీలక సమావేశం జరగనుందని సమాచారం. ఈ సమావేశంలో ప్రభుత్వం రెండు ప్రధాన అంశాలపై చర్చించనుంది. హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టులో అపీల్ చేయాలా, లేక గవర్నర్ వద్ద పెండింగ్లో ఉన్న ఆర్డినెన్స్, రాష్ట్రపతి వద్ద ఉన్న బిల్లుల ఆమోదం కోసం ప్రయత్నాలు చేయాలా అన్నదానిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే సమయంలో స్థానిక సంస్థలకు నిధుల విడుదల, అభివృద్ధి పనుల స్థిరత్వం వంటి అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశముంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం సామాజిక న్యాయ చర్యగా ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, రాజకీయంగా కూడా ఇది కీలక నిర్ణయంగా మారింది. గ్రామీణ స్థాయిలో బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేయడం ద్వారా కాంగ్రెస్ పునాదులను బలపరిచే ప్రయత్నమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే హైకోర్టు స్టే తర్వాత ఈ అంశం రాజకీయ వాదనగా మారిపోయింది. ప్రతిపక్షాలు దీనిని ప్రభుత్వం వైఫల్యంగా చూపించే ప్రయత్నం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల వాతావరణం మొదలైపోయింది. అభ్యర్థుల ఎంపికలు పూర్తయ్యాయి. ప్రచార సిద్ధతలు కొనసాగుతున్నాయి. కానీ ఎన్నికలు వాయిదా పడడంతో ప్రజల్లో నిరాశా భావం వ్యక్తమవుతోంది. "ఎప్పుడెప్పుడు ఎన్నికలు జరుగుతాయో?" అన్న ఉత్కంఠలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎదురుచూస్తున్నారు. రాజ్యాంగపరమైన అడ్డంకులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు కట్టుబడి ఉందని భావిస్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొనసాగించాలా, లేక పాత విధానంలోనే ఎన్నికలు జరపాలా అన్న ప్రశ్నలపై రాబోయే రోజుల్లో స్పష్టత రానుంది. ఏదేమైనా, ఈ ఎన్నికలు కేవలం రాజకీయమే కాదు, రాష్ట్రంలో సామాజిక సమతుల్యతను నిర్ణయించే కీలక దశగా మారాయి.

# బిజెపి బి ఫామ్ ఇచ్చేది నేనే....!!

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గం లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే బిజెపి అభ్యర్థులకు బీ ఫామ్ ఇచ్చేది నేనేనని.... మల్కాజ్ గిరి ఎంపి, బిజెపి జాతీయ కార్యదర్శి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి కార్యకర్త ఇంట్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో 25 సంవత్సరాలుగా నాయకుడిగా ఉన్నానని, తన గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలు స్థానిక సంస్థల్లో నిలిచి గెలవాలంటే టికెట్లు నేనే ఇవ్వాలని అన్నారు. ఎవరు గెలిచేవారు ..? కష్టపడ్డది ఎవరు...? అన్న విషయం తనకు తెలుసునని, ఈ నియోజకవర్గంలో వేరే వారు టికెట్లు ఇవ్వరని, దీనిపై ఎవరు అనుమానాలు పెట్టుకోవలసిన అవసరం లేదని ఆయన అన్నారు.

**- కాంగ్రెస్ గందర గోళ  విధానాలతో హైకోర్టులో స్టే....**

బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ గందరగోళ విధానాలతో మూర?పు పట్టుదలతో రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించడం వల్లనే బిసి రిజర్వేషన్ల పై హైకోర్టు స్టే విధించిందని, దానికి బాధ్యత పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వందేనని ఈటల రాజేందర్ అన్నారు. గత ఐదు దశాబ్దాలకు పైగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం చేలాయించిన కాంగ్రెస్ పార్టీ ఒక చట్టం ఎలా తేవాలో తెలియకుండానే కేవలం బిసి లను మోసం చేయడానికి జీవో 9 ని రూపొందించి హైకోర్టులో స్టే రావడంతో అబాసుపాలైందని అన్నారు. కేవలం అధికారం లోకి రావడం కోసం సాధ్యాసాధ్యాలు ఆలోచించకుండా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ చెప్పిందా...? నిబంధనలు, పద్ధతులు కాంగ్రెస్ పార్టీకి తెలిస్తే బిసి రిజర్వేషన్ల పై అసంబద్ధ జీవో 9 ని ఇవ్వక పోయి ఉండేదని ఆయన అన్నారు. ఒక బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి బిసిలను మోసం చేయడానికి మూర?ంగా, రాజ్యాంగబద్ధ పద్ధతులకు వ్యతిరేకంగా, మోసం చేయవచ్చు అనే ఆలోచనతో బిసి రిజర్వేషన్ల విషయంలో రేవంత్ రెడ్డి ప్రవర్తించిన



తీరు పట్ల బిసి లతో పాటు ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీని "  తూ " అంటున్నారని ఈటల ఎద్దేవా చేశారు. హైకో ర్టులో బిసి రిజర్వేషన్ల పై వాదనలు వినిపిస్తున్న సమయంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఇంప్లీడ్ కాలేదని, తమ తప్పును ఇతరుల మీద నెట్టడా నికి ముఖ్యమంత్రి అంటున్న మాటలుగా ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేసినప్పుడే కాంగ్రెస్ డ్రామా తెలిసిందని, సహకరించాల్సింది పార్టీలు కాదని, నిబంధనలు, రాజ్యాంగం అని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నిజంగా బిసి ల మీద చిత్తశుద్ధి ఉంటే బిసి సంఘాల నాయకులతో, న్యాయ నిపుణుల సలహాలు తీసుకొని ముందుకు సాగితే తప్ప ఈ అంశం పూర్తి కాదని అన్నారు. ఎస్టీలకు, ఎస్సీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించే అవకాశం రాజ్యాంగం ఇచ్చింది కానీ బిసి లకు, ఓబిసి లకు అవకాశం లేదని తెలిసి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూర?ంగా వ్యవహరించాడని అన్నారు. 73వ రాజ్యాంగ సవరణ చేసిన రాజీవ్ గాంధీ వాళ్ళ పార్టీ నాయకుడే కదా రాజ్యాంగ సవరణ జరగా లంటే ఎంత తతాంగం ఉంటుందో కాంగ్రెస్ పార్టీకి తెలియదా అని ప్రశ్నించారు. 42 శాతం బిసి లకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి ఆ వర్గాలను నిండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ బిసి లకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చే సమయంలో రిజర్వేషన్ల బిల్లు సంపూర్ణం కావాలంటే ఎన్ని అడ్డంకులు ఉంటాయో రేవంత్ రెడ్డికి తెలియదా అని, మహారాష్ట్ర, బీహార్ రాష్ట్రాలలో జరిగిన కోర్టు తీర్పులు ఆయనకు తెలియదా అని అన్నారు. కేవలం ప్రజల వద్ద ఇతర పార్టీలను బదనాం చేస్తూ పబ్బం గడుపుకునే విధానం కాంగ్రెస్ పార్టీ మానుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. తక్షణమే 42 శాతం బిసి లకు రిజర్వేషన్లు పెట్టి ఎన్నికలు జరపాలన్నారు.

**- పదవుల కంటే నాకు ప్రజా సమస్యలే ముఖ్యం.....**

25 సంవత్సరాలుగా రాజకీయ రంగంలో ఉన్న తాను తెలంగాణ ఉద్యమకారుడుగా, బిసి బిడ్డగా పనిచేశానని, నాకు ప్రజా సమస్యలే ముఖ్యం తప్ప పదవులు కాదని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో తనకొక పేజీ ఉంటుందని, ప్రజలకు అండగా, తోడుగా ఉండే వ్యక్తిగా ఈటల రాజేందర్ కు ప్రజల్లో పేరు ఉందని ఆయన అన్నారు. పరిపాలన చేతకాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల నుండి వ్యతిరేకత కొని తెచ్చుకుంటున్నాడని అన్నారు. తాను మొదటిసారిగా హైడ్రా పై వ్యాఖ్యానిస్తే అది ఆయన వ్యక్తిగతమని కొందరు అన్నారని, కానీ ఇప్పుడు తన మాటలే నిజమని ప్రతివారు గుర్తించారన్నారు. అలాగే మూసి పై కూడా మాట్లాడితే కొంత మందికి మింగుడు పడలేదని, మూసి నదిని ప్రక్షాళన చేస్తే తప్పు లేదు కానీ వ్యాపారం కోసం ప్రాజెక్టు ముందుకు తెస్తే వ్యతిరేకించానన్నారు. సర్పంచులు, ఎంపిపిలు, జడ్పీటిసిలు తాము చేసిన పనులకు బిల్లులు రాక నేటికి ఇబ్బంది పడుతున్నారని, మొదట వారికి పాత బకాయిలు ఎన్నికల లోపే చెల్లించాలని అన్నారు. పెద్ద పెద్ద వాగ్దానాలు చేస్తున్న ముఖ్యమంత్రి చిన్న వేతనాలపై పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులకు నెలనెలా జీతాలు ఇవ్వక వారిని బజారున పడేశాడని అన్నారు. చతికిలబడ్డ కాంగ్రెస్ పార్టీని  పాత ప్రభుత్వ విధానాలకు విసిగిన నిరుద్యోగులు, ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే కనీసం రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వకుండా రెండేళ్లుగా నరకయాతన పెడుతున్నారని అన్నారు.  ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, డాక్టర్ కాళీ ప్రసాద్, హుస్నాబాద్ నాయకులు జె. సురేందర్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, సంపత్ రావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీరామ్ శ్యామ్, ఎల్లా గౌడ్, బండి కళాధర్, ప్రభాకర్ రెడ్డి, సంజీవ్, వాసు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి)

ఇందులో అకౌంటెంట్ గా పనిచేసే ఒక వివాహిత కోసం చిరంజీవి  ఈ కార్యాలయనికి వచ్చాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోట చిరంజీవి (35) అనునాతడు న్యూ మారేడుపాక గ్రామానికి చెందిన నివాసుడు ఇతను పోతన కాలనీలో మీ సేవా సెంటర్ ని నడుపుకుంటూ జీవిస్తాడు. ఇతని భార్య 2019 సంవత్సరంలో చనిపోయినది. పెంచికల్పేట్ గ్రామానికి చెందిన పొలవేన సంధ్యారాణి, కోటా చిరంజీవి ఇరువురు క్లాస్మేట్స్.కోట చిరంజీవి మీసేవ నడుపుకుంటూ ఉన్న సమయంలో పొలవేన సంధ్యారాణి కంప్యూటర్ గురించి నేర్చుకోవడానికి  వెళ్లిన సమయంలో వీరి పరిచయం ప్రేమగా మారింది. పొలవేన సంధ్యారాణికి వివాహమైనది. ఇద్దరు సంతానం కూడా కలరు. తర్వాత కోటా చిరంజీవి ని ప్రేమిస్తున్నానని తన పిల్లలని భర్తను వదిలి తన దగ్గరికి వస్తానని, తనను పెళ్లి చేసుకుంటాను మరియు తనతోనే ఉంటానని వేధించగా కోట చిరంజీవి వద్దు నా పరువు పోతదని చెప్పేవాడు. అయినా గాని సంధ్యారాణి ప్రవర్తన మార్చుకోకుండా శుక్రవారం మధ్యాహ్నం కోటా చిరంజీవికికి ఫోన్ చేసి  ఇట్టి విషయం గురించి మాట్లాడుకుందామని రమ్మని తన పని చేస్తున్నా డిఆర్డిఏ టీజీఎస్ ఇఆర్ఎఫ్ఆఫీస్ సెంటినరికాలని ఆఫీసుకి రమ్మనగా కోటా చిరంజీవి ఒక్కడే వెళ్ళినాడు. తర్వాత సంధ్యారాణి తన భర్త కుమార్, తన అన్న అనవేన నరేష్, తన తండ్రి అనవేనా మల్లయ్య, బంధువైన పిడుగు చందు అందరు కలిసి కోట చిరంజీవి ని మరణ ఆయుధాలతో తలపై కొట్టి చంపినారు అని తన తమ్ముడైన కోటా రామ్ చరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది. సంఘటన స్థలాన్ని గోదావరి ఖని ఏ.సీ.పీ మడత రమేష్ మంథని సీఐ బీ.రాజు, రామగిరి ఎస్సై టీ. శ్రీనివాస్ పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యక్తిగత వ్యవహారం తోనే ఈ హత్య

**- గోదావరిఖని ఏసీపీ మడత రమేష్**

సెంటినరీ కాలనీ ఐకెపి కార్యాలయంలో జరిగిన కోట చిరంజీవి హత్య వ్యక్తిగత వ్యవహారంతోనే జరిగింది చిరంజీవి  ఈ వివాహిత తో గొడవ పడిన క్రమంలో ఆమె భర్త, అన్న, తండ్రి, బావలు కలిసి దారుణంగా కొట్టి చంపారు. చిరంజీవి బంధువు లు ఇచ్చిన పిటిషన్ ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. త్వరలో నిందితులను అరెస్టు చేస్తాం.

# భూ సేకరణ సమస్యలు త్వరితగతన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణం కోసం భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రెవిన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు. భారత జాతీయ రహదారి సంస్థ, వరంగల్ ప్రాజెక్ట్ సంచాలకులు భరద్వాజ్, రెవిన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబుతో  జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం నిర్వహించారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను గురించి చర్చించారు. ఈ సందర్భంగా పిడి భరద్వాజ్  పలు విషయాలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా భూసేకరణలో ఉన్న సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించాలని, భారత జాతీయ రహదారి సంస్థకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ, నేషనల్ హైవే అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

# వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో సెమినార్

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలో గల స్థానిక వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో 3వ నేషనల్ కరెంట్ గుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ డే నీ పురస్కరించుకొని సెమినార్ నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టెక్ జోధా ప్రైవేట్ లిమిటెడ్ అధినేత డాక్టర్ కే అనిల్ గౌడ్ CGMPపై మాట్లాడారు. ఔషధ ఉత్పత్తులలో నాణ్యతా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు CGMPఅనేది చాలా అవసరమని, దీనివల్ల ఔషధ పరిశ్రమ అభివృద్ధికి ఏ విధంగా తోడ్పడతాయో విపులంగా వివరించారు. ఈ CGMPవిధానాలు విద్యార్థి దశలో ఎక్కువగా నేర్చుకొని అవగాహన పెంచుకున్నట్లయితే ఔషధ పరిశ్రమలో మంచి అవకాశాలు ఉంటాయని తెలియజేశారు ఇలాంటి సరియైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తే ఔషధ దుష్ప్రభావాలను నివారించవచ్చని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి మెంబర్లు బి వినోద్ సిహెచ్ ప్రకాష్ రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి విభాగాధిపతులు డాక్టర్ ఎం నవీన్ కుమార్ డాక్టర్ డి శ్రవణ్ కుమార్ ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ఏ శ్రవణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పచ్చగున్న తెలంగాణను ఎడారిగా మార్చే ఆలోచన

## - కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల - ఇంటింటికి అబద్దపు హామీలు వివరించాలి
## - న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు

**సూర్య గంభీరావుపేట**

420 హామీలిచ్చి, అమలు కానీ ఆరు గ్యారెంటీలతో గద్దెనెక్కిపచ్చ గున్న తెలంగాణను ఎడారిగా మార్చే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య స్థానిక నాయకులతో కలిసి కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో 420 అబద్దపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం మోసాలను ఎండగట్టేందుకు ఈ బాకీ కార్డును ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కష్టపడి సాధించుకున్న



రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయాలని ప్రభుత్వం చూస్తుందని, 22 నెలలలో ఒక్క గ్యారెంటీ కూడా పూర్తి చేయలేదని, మహిళలకు ఉచిత బస్సు అని చెప్పి మూడుసార్లు బస్సు చార్జీలు పెంచిందన్నారు. ఆడోళ్ళకు ఫ్రీ మోగాళ్లకు డబల్ చార్జీలు చేశారని ఆరోపించారు. 10 ఏళ్లలో రైతులు ఎరువుల కోసం ఎనాడు రోడ్డు ఎక్కలేదని, ఈ ప్రభుత్వంలో రైతులు యూరియా కోసం రోడ్డు మీదకు వచ్చారని, యూరియా పంపిణీలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం ప్రజాపాలన అని చెప్పి ప్రజలను మోసం చేస్తోందని, మోసాలను ఎండగడుతూ ప్రతి గడపకు బాకీ కార్డును చేరావేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్, పట్టణ అధ్యక్షుడు వెంకట యాదవ్, యూత్ అధ్యక్షుడు రత్నాకర్, నాయకులు కోమిరిశెట్టి లక్ష్మణ్ గంధ్యాడపు రాజు, నాగరాజ్ గౌడ్ అల్లే సత్యం గడ్డి హరీష్ రామాంజనేయ గౌడ్ రాజిరెడ్డి బండ రమేష్‌లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్లకు గంతలతో బీసీ నాయకుల నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**

విద్యా,ఉద్యోగ,స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై తెలంగాణ ఉద్యమ తరహా ఉద్యమాన్ని నిర్మిస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్వ హన్మాండ్లు అన్నారు.శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జీవో నెంబర్ 9పై హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన, రాజకీయ పరమైన పోరాటం చేస్తామని,ఆరు నూరైనా 42 శాతం రిజర్వేషన్ను సాధించి తీరుతామని అన్నారు.బీసీ రిజర్వేషన్లను కొందరు వ్యక్తులు కావాలని అడ్డుకుంటూ నోటికాడి కూడును లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.జనాభా దామాషా ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యం



లోని కాంగ్రెస్ ప్రభుత్వం పద్ధతి ప్రకారం బీసీ కుల గణన చేసి డెడికేషన్ కమిషన్ వేసి చట్ట సభలలో బిల్లులు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్,రాష్ట్రపతికి బిల్లును పంపించారని అట్టి బిల్లును ఆమోదించకుండా వాయిదా వేయడం శోచనీయమన్నారు.42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.కొందరు కావాలనే బీసీలకు అన్యాయం చేయాలని చూస్తున్నారని వారి కుట్రలను భగ్నం చేస్తూ బీసీలందరూ ఏకతాటిపైకి చేరి మన హక్కులను సాధించుకుందామని వారు అన్నారు. ప్రభుత్వ,ప్రతిపక్షాల వైఖరులపై రెండు రోజులు వేచి చూసి తదుపరి కార్యాచరణ చేపడతామని, నేటి రోజున హైదరాబాదులో అన్ని బీసీ కుల సంఘాలు సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని పర్వ హన్మాండ్లు తెలిపారు.42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు నిరవధిక తెలంగాణ బంద్‌కు వెనుకాడబోమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్,జిల్లా అధికార ప్రతినిధి బండారు బాల్ రెడ్డి,మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకుడు నంది కిషన్,పద్మశాలి సంఘం జిల్లా నాయకుడు గోలి వెంకటరమణ, యాదవ సంఘం జిల్లా నాయకుడు తోట రాములు యాదవ్,ముదిరాజ్ సంఘం సిరిసిల్ల అధ్యక్షుడు వంకాయల కార్తీక్, బీసీ సంఘం నాయకులు బోయినీ శ్రీనివాస్,తోట్ల మల్లేష్ యాదవ్,భూదం ఆంజనేయులు,బిసి యువజన జిల్లా నాయకులు చెన్నమనేని రాజకుమార్,నాయకులు సామల తిరుపతి,ఇల్లంతకుంట తిరుపతి,సామల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మున్సిపల్ యూనియన్ మహాసభలను విజయవంతం చేయాలి

## - మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం అశోక్

**సూర్య,వేములవాడ**

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం వేములవాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ యూనియన్ మహాసభల పోస్టర్‌ను శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం అశోక్ మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 14, 15 తేదీలలో రంగారెడ్డి జిల్లాలోని తుర్కయ అంజలి మున్సిపల్‌లో రాష్ట్ర మహాసభలు జరుగుచున్నవని అన్నారు. 14న తుర్కయం



జాల్ మున్సిపల్‌లో భారీ బహిరంగ సభ ఉంటుందని, ఆ యొక్క బహిరంగ సభలో సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని, బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రెండు రోజుల పాటు అక్కడే మహాసభలు జరుగుతాయని, ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో కార్మికుల పోరాటాలు సాధించుకున్న హక్కులు చర్చించి రాబోయే మూడు సంవత్సరాల కాలంలో సాధించుకోవాల్సిన హక్కుల కోసం ప్రణాళికలు వేసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతినిధులుగా ఎన్నికైన సభ్యులు రెండు రోజులపాటు ఉండి మహాసభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ వేముల పట్టణ అధ్యక్షులు సరిపల్లి నరేష్, కార్యదర్శి దుబ్బలచ్చయ్య, ఉపాధ్యక్షులు వావిలాల లక్ష్మి, గుడిసె మల్లేశం, సావనపల్లి శీను, కమిటీ సభ్యులు కుమ్మరి రాము, చింతలపాలెం అనిల్, చింతలపాలెం శీను, జంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ ట్రాక్టర్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట శ్రీరామ ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పంట శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా గొల్లపల్లి తిరుపతి ప్రధాన కార్యదర్శిగా మారలేని మహేష్, కోశాధికారిగా చల్లపురం గణేష్,సలహాదారుల గంధ్యదాపు లింగం,పెద్దవేని రాజ మల్లయ్య, చిలుక స్వామి, గంట రమేష్, కోటయ్య గారి సంతోష్ రెడ్డి ఎన్నికయ్యారు.



# రాజన్న ఆలయ అన్నదాన ట్రస్టుకు విరాళం

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని అన్నదాన ట్రస్టుకు హైదరాబాద్ సోమాజిగూడకు చెందిన నీలగిరి శంకరరావు కుటుంబ సభ్యులు రూ.1,11,111 విరాళం అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డీఈ రఘునందన్, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆదార్ కేంద్రాన్ని పరిశీలించిన మండల విద్యాధికారి

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం సనుగుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న ఆదార్ నమోదు కేంద్రాన్ని మండల విద్యాధికారి వినయ కుమార్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పరిసర గ్రామాల బడి పిల్లలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఇంతవరకు వంద పైన అప్డేషన్లు అయ్యాయని ఇంకా ఎవరైనా పిల్లలు తమ ఆదార్‌ని నమోదు చేసుకోకపోయినా, నవీకరణ చేసుకోకపోయినా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సనుగుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్, సి.ఆర్.పి ఉమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మహిళా సంఘాలకి ఇవ్వాలని

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మం డలం కంచర్ల గ్రామ మహిళ సంఘాలు కోరారు. శుక్రవారం సెర్ఫ్ పిడి అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత యాసంగిలో మహిళా సంఘాల ద్వారా వారి ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. అలాగే వానకాలం సీజన్ కూడా మహిళా సంఘాలకు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విజయ,శిరీష,లక్ష్మీ,నాగరాణి,కవిత,కల, లక్ష్మి, పద్మ,లక్ష్మీ,వరలక్ష్మి, మంజుల, లక్ష్మీ,వరలక్ష్మి,మహిళా సంఘ సభ్యులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.


# బాధిత కుటుంబానికి ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలో ఇటీవల మరణించిన కంకణాల శ్రీనివాస్ కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మాజి ఎంపీటీసీ ఐలవేణి రాజేందర్, గుడిసె దేవరాజు, క్రాంతి, విజయ్, రవి తదితరులు ఉన్నారు.

# కావ్య పరిచయం కార్యక్రమం విజయవంతం చేయాలి

**సూర్య, వేములవాడ**




బహుముఖ ప్రజ్ఞాశాలి వేములవాడకు చెందిన దివంగత మామిడి పల్లి సాంబకవి రచించిన 'లోభ సంహారం' కావ్యపరిచయ కార్యక్రమం కరీంనగర్ లోని భగవతి హైస్కూల్లో అక్టోబర్ 12, ఆదివారం ఉదయం జరుగుతుంది. కార్యక్రమానికి సివి. కుమార్ అధ్యక్షత వహిస్తారు. ప్రధాన వక్తగా డాక్టర్ విష్ణు వందనా దేవి లోభ సంహార కావ్య పరిచయం, సాంబకవి జీవిత విశేషాలూ, కళారంగాలపై మాట్లాడుతారు. కార్యక్రమంలో పి. ఎస్. రవీంద్ర, డాక్టర్ మామిడి పల్లి రాజన్న, దామరకుంట శంకరయ్యలు వక్తలుగా పాల్గొంటారు. సమన్వయకర్తలుగా డాక్టర్ వాసాల వరప్రసాద్, తిరుక్కోవెల వెంకటరమణలు వ్యవహరిస్తారు. సాహితీ అభిమానులందరూ హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కరీంనగర్ తెలంగాణ రచయితల వేదిక కోరింది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

జగిత్యాల

శనివారం 11 అక్టోబర్ 2025 4


# చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం

## - మోసపూరిత మాటలతో ప్రజలకు అన్యాయం చేస్తున్నారు - ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**సూర్య కోరుట్ల రూరల్**

మండలం అయిలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వంచక హామీలను ఎండగడుతూ "కాంగ్రెస్ బాకీ కార్డులు" పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటని, ఎన్నికల సమయంలో మధురమైన మాటలతో, అబద్ధపు హామీలతో ప్రజలను ఆకట్టుకుని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా మొత్తం 420 హామీలు ఇచ్చినా వాటిలో ఒక్కటి కూడా అమలు చేయాలేని ప్రభుత్వమని రాష్ట్రం అంతటా రైతులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు అందరూ కాంగ్రెస్



ప్రభుత్వం తీరుతో విసిగిపోయారని తీవ్రంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే సంజయ్ విమర్శలు గుప్పించారు. ఇకనైనా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రజలు ఎంతో కష్టపడి సాధించిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చీకటిలోకి నెడుతోంది. రైతులకు ఉచిత విద్యుత్ తగ్గించడం పింఛన్లలో ఆలస్యం, ధాన్యం కొనుగోలులో అవ్యవస్థలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల హామీ కేవలం పేపర్లోనే ఉంచడం ఇవన్నీ కాంగ్రెస్ ద్రోహ పాలనకు నిదర్శనాలు, ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో వచ్చిన అభివృద్ధిని ఈ ప్రభుత్వం పూర్తిగా నిలిపేసింది అన్నారు. కేటీఆర్, ఇచ్చిన పిలుపు మేరకు ఈ 'కాంగ్రెస్ బాకీ కార్డులు' ప్రజలకు అందించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలపై ప్రజల్లో అవగాహన కల్పించడం మా బాధ్యత. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుంది. ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తూనే ఉంటుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సభ్యుడు యూనియన్ నిబంధనలకు లోబడి నడుచుకోవాలి

## - ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్‌ల ఏర్పాటుకు తోడ్పడాలి - ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు యూనియన్‌లో సభ్యత్వం కల్పిస్తాం

## - టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

టియూడబ్ల్యూజే ఐజేయులో సభ్యత్వం పొందిన ప్రతి సభ్యుడు యూనియన్ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని టియూడబ్ల్యూజే ఐజేయు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని తహసీల్ చౌరస్తా వద్ద గల జగిత్యాల పట్టణ ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టియూడబ్ల్యూజే ఐజేయులో సభ్యత్వ నమోదు నిరంతర ప్రక్రియగా



కొనసాగిస్తామన్నారు. అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్‌కు సభ్యత్వం కల్పిస్తామన్నారు. నవంబర్ 10 లోపు జిల్లాలో సభ్యత్వం పొందిన జర్నలిస్టులందరికీ ఐడి కార్డులు ఇవ్వనున్నట్టు వివరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్‌ల ఏర్పాటుకు ప్రతి సభ్యుడు తోడ్పడాలని సూచించారు. ధర్మపురి, కోరుట్ల పట్టణాల్లోని ప్రెస్ క్లబ్‌ల సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్ళామని, వారి ఆదేశాల మేరకు స్థానికంగా నెల కొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లా ఉప కమిటీలను త్వరలోనే ఎన్ను కుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన లోక రమణా రెడ్డిని జిల్లా ఉపాధ్యక్షునిగా నియమిస్తూ కమిటీ తీర్మాణించింది. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బెజ్జెంకి సంపూర్ణాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాల చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన రైతన్న...

## - మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

## - సన్న వడ్లకు బోనస్ విడుదల చేయాలని డిమాండ్

**సూర్య మెట్‌పల్లి**

ఆరుగాలం కష్టపడి శ్రమించిన రైతులు, ప్రభుత్వ అలసత్వం కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మెట్‌పల్లి పాత బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న రైతులు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రైతులు తమ సమస్యలను తెలియజేసే ప్లకార్డులను ప్రదర్శిస్తూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శాస్త్రి చౌరస్తా వద్దకు చేరుకున్న తర్వాత, రైతులు రాస్తారోకో నిర్వహించి, ధర్నాను కొనసాగించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ. రబీ సీజన్లో పండించిన సన్న వడ్లకు బోనస్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా రైతులు



తమ పంటకు సరైన మద్దతు ధర పొందుతారని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని రైతులు మొక్కజొన్న పంటను అమ్ముకోవడానికి ఇబ్బందులు పడకుండా చూడాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని, వర్షాల వలన నష్టపోయిన రైతులు ఆర్థికంగా కోలుకోవడానికి సహాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కారణంగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కలెక్టర్ వచ్చే వరకు ధర్నా విరమించేది లేదని రైతులు తేల్చి చెప్పడంతో ధర్నా జరుగుతున్న ప్రదేశానికి ఆర్డిఓ శ్రీనివాస్ చేరుకొని రైతులతో మాట్లాడి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆర్డిఓ హామీతో రైతులు తమ ఆందోళనను విరమించారు. ధర్నా కారణంగా డీఎస్పీ రాములు, సీఐ అనిల్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఎస్సై కిరణ్ కుమార్ బందోబస్తు చేపట్టి ట్రాఫిక్‌కు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.



# రద్దీ ప్రాంతాల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పీ.కరుణాకర్ నార్కోటిక్ డాగ్,తన సిబ్బందితో కలిసి జగిత్యాల పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే ప్రదేశాలు జగిత్యాల కొత్త బస్టాండ్ ప్రాంగణం చుట్టుపక్కల ప్రదేశాల్లో శుక్రవారం ముమ్మర తనిఖీలు చేయడం జరిగింది. ఇందులో భాగంగా టౌన్ ఇన్స్పెక్టర్ పీ.కరుణాకర్ మాట్లాడుచు డ్రగ్స్ బారిన పడి యువకులు వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అని డ్రగ్స్ జోలికి ఎవరు పోవద్దు అని అదే విధంగా డ్రగ్స్ సరఫరా చేసే వారిపై నిత్యం దృష్టి పెడుతు పట్టుకొని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఉత్సాహంగా సాగిన పీజీ విద్యార్థుల స్వాగత వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల అర్బన్ మండలం ధరూర్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల బీఎస్సీ విభాగం విద్యార్థులచే శుక్రవారం నిర్వహించిన స్వాగత వేడుకలు అంబరా నంటినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించినారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని సమయపాలన పాటిస్తూ, క్రమశిక్షణతో కూడిన నిబద్ధతను ప్రదర్శించినట్లయితే ఎటువంటి లక్ష్యాల నయినా సులభంగా చేరుకోవచ్చని పేర్కొన్నారు. మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. అనంతరం విద్యార్థులచే నిర్వ హించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శ

**సూర్య ఎండపల్లి**

మండలంలోని రాజారాం పల్లి గ్రామానికి చెందిన మెరుగు జంప య్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం



తెలుసుకున్న రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు (బాపు) శుక్రవారం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. వారి వెంట మాజీ సర్పం చులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

# బీసీ లకు 42శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి

**- బింగి మనోజ్ కుమార్**

**సూర్య కొడిమ్యాల**

బీసీలకు జరుగుతున్న అన్యాయం పైన ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు చేస్తున్న అణిచివేత పైన గళం విప్పుతూ కొడిమ్యాల మండల పట్టణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కుల సంఘాల ప్రజల ఆధ్వర్యంలో శుక్రవారం రోజు అన్ని విద్యా వ్యాపార సముదాయాలను, మండల పట్టణ బంద్ కార్యక్రమం చేపట్టారు. అనంతరం బింగి మనోజ్ కుమార్ మాట్లాడుతు అనాది నుండి బీసీ వర్గాల పైన చిన్నచూపు కొనసాగుతుంది రాజకీయ విద్య ఉపాధి అంశాలకు ఆమడ దూరం లోనే ఉంచుతున్నరన్నారు. 42శాతం ఎట్టి పరిస్థితుల్లో కల్పిస్తామని చెప్పి తీర స్టే వచ్చేలా చూసి మోసం చేయడం చాలా దారుణం అన్నారు. వెనుకబడిన తరగతుల షెడ్యూల్ కులాల తెగల మైనార్టీల ఐక్యతతో బీసీల హక్కులను కాపాడుకొని సాధించుకునేదాక పోరాటం కొనసాగుతుందాన్నారు. ఈ కార్యక్రమములో అన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కుల సంఘాల ప్రతినిధులు ప్రజలు యువకులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
# పెద్దపల్లి
శనివారం 11 అక్టోబర్ 2025 5


# గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంచిర్యాల-వరంగల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలో నిర్మాణం అవుతున్న మంచిర్యాల-వరంగల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచిర్యాల-వరంగల్ గ్రీన్ ఫీల్డ్ 4 వరుసల జాతీయ



రహదారి నిర్మాణం సంబంధించి రామగిరి మండలం ఆదివారంపేట, బేగంపేట గ్రామాలలో సి.ఎన్.జి వరకు పూర్తి కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రామగిరి మండలంలోని రెండు గ్రామాలలో రోడ్డు నిర్మాణంలో భాగంగా మట్టి నిర్మాణ పని ప్రారంభమైందని,దీనిని సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట రామగిరి తహసీల్దార్ పర్సంది సుమన్,ఆర్.ఐ కే. మహేష్, సర్వేయర్ నాగండ్ల రాధిక సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు అన్యాయం జరిగితే ఊరుకోం

**- 14న రాష్ట్ర బంద్‌కు మద్దతు**

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**





బీసీ రిజర్వేషన్ విషయంలో తమకు అన్యాయం జరిగితే ఊరుకోమని జాతీయ బీసీ సంఘం కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ హెచ్చరించారు. శుక్రవారం జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అఖిలపక్ష రాజకీయ పార్టీల్లో ప్రజాసంఘాలు, ఉద్యమ సంస్థలు, కుల సంఘాల నాయకులతో హైదరాబాద్‌లో జరిగినటువంటి కార్యక్రమంలో ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈనెల 14న రాష్ట్ర బంద్‌కు పిలుపునివ్వటం జరిగిందని, దానికి తాము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. బలహీనవర్గాల అభివృద్ధి, ఆత్మగౌరవం, రాజ్యాధికారం కోసం పోరాడుతున్నటువంటి సంఘాలన్నీ ఏకతాటి మీదికి వచ్చి ఈబంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. బీసీల ఐక్యతను చాటుతూ బంద్ ద్వారా బీసీల సత్తా ఏంటో ప్రభుత్వానికి చాటాలన్నారు.బీసీలంటే ప్రభుత్వానికి చులకనగా ఉందా? ముఖ్యమంత్రి పదవులు రావు మంత్రి పదవులు ఇవ్వరు. లేకలేక సర్పంచ్, ఎంపీటీసీలుగా అవకాశం వస్తే వాటిని కూడా లాగేసుకోవడం సరికాదన్నారు. ఈ సమాజంలో బీసీల సత్తా ఏంటో బంద్ ద్వారా చూపిస్తామన్నారు. ఒక చేతితో రిజర్వేషన్లు ఇచ్చి, మరో చేతితో రెడ్డి సంఘాలతో కేసులు వేయించి ఈ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను కోర్టుల ద్వారా అడ్డుకోవాడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.న్యాయమైనటువంటి బీసీల 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నోమురి శ్రీధర్‌రావు, రాష్ట్ర నాయకులు కోమటి పల్లి రాజేందర్‌నేత, బీసీ ఐక్య సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు బూర్ల ధనుంజయ నేత, అమీర్‌శెట్టి సంజీవ్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణవేణి హై స్కూల్‌లో ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**సూర్య-గోదావరిఖని**

ఇక్కడి మార్కండేయ కాలనీలోని క్రిష్ణవేణి హై స్కూల్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్.ఎల్.సి) శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగిం ది. స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ అనేది విద్యార్థి తన అభ్యాస పురోగతి, సాధించిన విజయాలు, ఎదురైన సవాళ్లు, భవిష్యత్తు లక్ష్యాల గురించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తానే స్వ యంగా వివరించే ఈ సమావేశంలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొనడం కనిపించింది. ఇందులో విద్యార్థులు తాము ఏమి నేర్చుకున్నారు..ఎలా నేర్చుకున్నారు.. ప్రదర్శన ద్వారా తెలియజేయడం జరిగింది. ఎస్.ఎల్.సిలో విద్యార్థులు సంభాషణలను నడిపించడం ద్వారా




నాయకత్వ లక్షణాలు పెంపొందడంతో పాటు వారి అభ్యాసంపై బాధ్యత వహించడం ద్వారా విద్యార్థులు మరింత ఆత్మ విశ్వాసాన్ని పొందడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు కేవలం నేర్చుకోవడమే కాకుండా, జీవితకాలం ఉపయోగపడే కమ్యూనికేషన్, స్వీయ-అవగాహన, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుంటారని స్కూల్ చైర్ పర్సన్, కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ, ఆర్ట్స్, భాషా ప్రాజెక్టులను ప్రదర్శించగా, వారి తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేయడం కనిపించింది.

## షార్ట్ సర్క్యూట్‌తో దుకాణం దగ్ధం

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



షార్ట్ సర్క్యూట్‌తో దుకాణం దగ్ధమైన ఘటన పెద్దపల్లి పట్టణంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. బస్టాండ్ ప్రాంతంలో గల హాట్ చిప్స్ దుకాణంలో రాత్రి 10 గంటల సమయంలో ఒక్కసారి మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న ఫైర్ అధికారులు డౌట్ ఈ ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.అప్పటికే దుకాణంలోని తిను బండారాలు, ఫర్నిచర్ దగ్ధం అయ్యింది. సుమారుగా 5 లక్షల వరకు నష్టం వాటిల్లినట్టు షాపు యజమాని తెలిపారు. పొట్టకూటి కోసం తమిళనాడు నుండి ఇక్కడికి వచ్చి ఉపాధి పొందుతున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని యజమాని కోరారు.

## చెరువు కట్టపై భారీ గుంతలు...

**- రైతులకు కష్టాలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామ చెరువు కట్టపై భారీ గుంతలు పడ్డాయి. ట్రాక్టర్‌లో కాలిపోయిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను మరమ్మత్తు చేసుకుని తీసుకొని వెళ్లి రావడానికి





రైతులు గుంతల మయంగా మారిన కట్టపై ట్రాక్టర్ దిగబాటు కాకుండా వరి గడ్డ కట్టలు వేసుకొని దాటించారు.

## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

పట్టణంలో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులతో పాటు పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శుక్రవారం పరిశీలించారు. చీకురాయి చౌరస్తా నుండి చీకుర్తి రైల్వే గేట్ వరకు చేపడుతున్న డబల్ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. వీటితోపాటు పట్టణంలో చేపడుతున్న డ్రైనేజ్ వాటర్ ట్యాంక్ పనులలో నాణ్యతను పరిశీలించి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మున్సిపల్ ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, కిరణ్ మున్సిపల్ సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, ప్రజా



ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలు తపాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తమ గ్రామాల్లో ఏర్పాటు చేసిన బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి పోస్టల్ సూపరింటెండెంట్ బి.నంద కోరారు. పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ లలో అందించే సేవలను బ్రాంచ్ ఆఫీసులో సైతం అందిస్తున్నట్లు తెలిపారు. స్పీడ్ పోస్ట్, పార్సెల్, సేవింగ్ బ్యాంక్, భీమాకు సంబంధించిన సేవల కోసం తమ గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ నందు సంప్రదించాలని ఈ సందర్భంగా సూచించారు.

## అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు ఉపన్యాస,వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రధానోపాధ్యాయురాలు మాధురి చేతులమీదుగా బహుమతులు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో బాలికల పట్ల వివక్షత కొనసాగుతూనే ఉన్నదని, బాలికల హక్కుల గురించి పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రత్యేకంగా వివరించాల్సిన అవశ్యకత ఉందని పేర్కొన్నారు. బాలికల సాధికారత ప్రోత్సహించడం కోసమే 2012 లో ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రారంభించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,షకీల్, ఖుమ్ రావు, సీమ, ప్రేమలత, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.లక్ష్మణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు

**సూర్య, ఎలిగేడు**



ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మానసిక ఆరోగ్య ప్రాముఖ్యత, మానసిక రుగ్మతలపై వైద్యాధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ రావు, వైద్యాధికారి నిస్సి క్రిస్టిన, సూపర్ వైజర్లు, వైద్య సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రతిజ్ఞ...

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రతి ఒక్కరు నడుంబిగించాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు.శుక్రవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేష్ సిబ్బంది చేత మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను చేయించారు. నేను మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని డ్రగ్స్ అమ్మకం, కొనుగులు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత సమాజ మే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని మున్సిపల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ లింగయ్య,ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారులు వినయ్, కిరణ్, డి దబ్బు ఓ. అధికారులు సుచరిత, శ్యామల, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



### కాంగ్రెస్ పార్టీలో చేరిన

# పాలకుర్తి మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు

### - మూడు రంగుల కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి మండలానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మండలం లోని ఈసాల తక్కలపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, మాజీ ఎంపీటీసీ లక్ష్మీ, కాపు సంఘం అధ్యక్షుడు కదారి చంద్రయ్య, యాదవ సంఘం అధ్యక్షుడు అమరగోని లింగయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అంజయ్యతో పాటు బీఆర్ ఎస్ పార్టీకి చెందిన 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి రామగుం డం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్



పార్టీ నిఖార్సైన మార్గదర్శిగా నిలుస్తోందని, మునుపెన్నడు చూడని అభివృద్ధిని ప్రజలు త్వర లోనే చూస్తారని చెప్పుకొచ్చారు. ఇప్పటికే పలు రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులతో పాటు ప్రజలు సైతం తాను చేస్తున్న అభివృద్ధిని చూసి హర్షిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం తనపై ఉన్న నమ్మకానికి నిదర్శ నం అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనా లి ఠాకూర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గద్దం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధం గా పాలకుర్తి మండలం బసంత్ నగర్‌లోని అల్ట్రా టెక్ సిమెంట్ కంపెనీలో కార్మికులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్వయంగా కలిసి వారి యోగక్షేమా లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ కంపెనీకి చెందిన క్యాంటీన్ లో కార్మికులతో కలిసి ఆయన చాయ్ తాగుతూ కార్మికులకు అందుతున్న సంక్షేమం, సదుపాయాలు, వేతనాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. సిమెంట్ కంపెనీకి చెందిన కార్మికుల సమస్యలపై స్పందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటానని, కార్మికులు నేరుగా తమ సమస్య లను తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవా లని ఎమ్మెల్యే ఈ సందర్భంగా వారికి చెప్పడం కనిపించింది.

## తెలంగాణ జాగృతి మోసపూరిత సంస్థ

**- యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్**

**సూర్య కరీంనగర్ టౌన్**



తెలంగాణ జాగృతి ఒక మోసపూరిత సంస్థ అని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ ఆరోపించారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ, జాగృతి నిధుల దుర్వినియోగం, అవినీతి, రాజకీయ ప్రయోజ నాల కోసం మాత్రమే వాడుకలో ఉందని విమ ర్శించారు. బీసీలను మోసం చేయడం కవితకు అలవాటైందని, బిజెపి-బీఆర్ఎస్ పార్టీలకు బీసీ లపై చిత్తశుద్ధి లేదని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకుంటున్నవే ఈ రెండు పార్టీలేనని అజీమ్ ఆరోపించారు.

## బాధిత కుటుంబానికి ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం లోని కట్కాపూర్ గ్రామానికి చెందిన తోగిటి లత కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ రాజమౌళి మహిళా యొక్క ఆరోగ్య పరిస్థితి ని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్ళారు.తక్షణమే స్పందించి న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,మహిళకు నిమ్స్‌లో శస్త్ర చికిత్స నిమిత్తం 2 లక్షల 50వేల రూపాయల ఎల్వోసీని వారి కుటుంబ సభ్యులకు అందజేసారు.దీంతో లత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రాజమౌళి,రమేష్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యటనతో విద్యార్థులకు విజ్ఞానం

**సూర్య, హుజురాబాద్**



క్షేత్ర పర్యటనలతో విద్యార్థులకు విజ్ఞా నం లభిస్తుందని హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వేణు మాధవ్ అన్నారు.శుక్రవారం పాఠశాల పిల్లలు హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలోని పట్టు పురుగుల పెంపకం కేంద్రాన్ని శుక్రవారం సందర్శిం చారు. మల్బరీ ఆకుల ఉత్పత్తి, పెంపకం పద్ధతులు, తదితర అంశాలను విద్యార్థులు పరిశీలించారు. పట్టు పురుగుల నుండి పట్టు ఎలా ఉత్పత్తి అవుతుందో, అలాగే పట్టు పురుగుల పెంపకం, వాటి జీవిత చక్రం, వాటి దశల గురించి విద్యార్థులకు పట్టు పురుగుల కేంద్రం నిర్వాహకులు వివరిం చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీత, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## ముకరాంపుర పార్కును కబ్జాదారుల నుండి కాపాడాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ డిమాండ్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరంలో పార్కు స్థలాలను కబ్జాదారుల నుండి రక్షించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సాయి కృష్ణ థియే టర్ సమీపంలోని ముకరాంపుర సర్వే నంబర్లు 1101/D,1093లో ఉన్న 8 గుంటల పార్క్ స్థలాన్ని కబ్జాదారులు ఆక్రమిం చారని, ఇది సుమారు రూ.8 కోట్ల విలువైనదని జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ తెలిపారు. ఈ మేరకు నగరపాలక సంస్థ కమిషనర్‌కు ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు ఫిర్యా దు సమర్పించారు. గతంలో ఈ పార్కు అభివృద్ధికి నిధులు కేటాయించగా, ఇప్పుడు అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల కబ్జాలు పెరుగుతున్నాయని ఆయన విమర్శించారు.నగరంలోని పార్కుల సంఖ్య క్రమంగా తగ్గిపోతుండ టంపై ఆందోళన వ్యక్తం చేసిన శేఖర్, “అధికారులు వెంటనే చర్యలు తీసు కోకపోతే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతాం” అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ లీగ్ రాష్ట్ర కన్వీనర్ ఆదిత్య, జిల్లా నాయకులు బద్రి నేత, వేణు, సాయి, సాయి కిరణ్ రెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో టీఆర్పీ పార్టీ రాష్ట్ర బంద్ విజయవంతం

**సూర్య కరీంనగర్**



బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపిస్తూ తెలం గాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పిలుపుని చ్చిన బంద్ కరీంనగర్‌లో విజయవంతంగా జరిగింది. రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా ఆధ్వర్యంలో గీతభవన్, అలుగునూర్ చౌరస్తాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.అఖిల్ పాషా మాట్లాడుతూ, “కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, బలహీన జీవోతో బీసీలను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం” అని విమర్శించారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు వారిపట్ల వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో టీఆర్పీ నాయకులు భూత్కూరి మధు, శివరాత్రి మోహన్, బుర్ర అశోక్, దురుశెట్టి చెందు, నేరెళ్ళ శ్రీకాంత్, సిరిసిల్ల అంజయ్య, గుండ సాయి, మంథని శ్రీకాంత్, చామనపెల్లి లక్ష్మీ, జింక లావణ్య, ఎగుర్ల రమేష్, మాచర్ల అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో బీసీ సంఘాల ఆగ్రహం

**- రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ గాయత్రి బ్యాంకెట్ హాల్‌లో జరిగిన సమావేశంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెంట అజయ్ పటేల్ మాట్లాడుతూ, కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం బీసీలపై ద్రోహమని అన్నారు.జీవో నెం. 9పై హైకోర్టు స్టే, ఎన్నికల నోటిఫికేషన్ వెనక్కి తీసుకోవడం ప్రభుత్వ వైఫల్యమని విమర్శిం చారు. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాత మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని, సీఎం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కాలువ మధుబాబు, గాలిపెల్లి శ్రీనివాస్, గరిగే కోటేశ్వర్, కందుకూరి వెంకటేష్, గుగ్గిళ్ళ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టేకు నిరసన

**సూర్య కరీంనగర్**



బీసీలకు 42% రిజర్వే షన్లపై హైకో ర్టు స్టే విధిం చడాన్ని నిర సిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ దహనం చేసి రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్, రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్, జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ప్రధాన అతిథులుగాహాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెడ్డి జాగృతి కోర్టు వెళ్లడం యావత్ బీసీలకు అవమానమని, బీసీ సంఘాలు మళ్లీ ఏకతాటిపైకి రావా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దొగ్గలి శ్రీధర్, రాచమల్ల రాజు, నారో జు రాకేష్ చారి, మాచర్ల అంజయ్య గౌడ్, మాదాసు సంజీవ్, మంతెన కిరణ్, బోయిని ప్రశాంత్, బియ్యం తిరుపతి, జివన్ ఆనంద్, కుసుంబ ఆదర్శ్, గంగిపల్లి అరుణ, దేవరకొండ సంతోషి లక్ష్మి పాల్గొన్నారు.

## కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో “ఎకో బజార్ - స్వదేశీ దీపావళి”

**సూర్య కరీంనగర్**





కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ “ఎకో బజార్ - స్వదేశీ దీపా వళి” కార్యక్రమం నిర్వ హించబడుతోంది. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి మాట్లాడుతూ, పర్యావరణ హిత ఉత్పత్తులను వినియోగించి ‘వోకల్ ఫర్ లోకల్’ స్ఫూర్తిని పెంపొందించాలని సూచించారు.ఈ బజార్‌లో మట్టి దీపాలు, సేంద్రియ ఆహార పదార్థాలు, హస్తకళలు, హర్బల్ ఉత్పత్తులు, ప్లాస్టిక్ రహిత వస్తువులు ప్రదర్శనకు రానున్నాయి. స్వయం సహాయక సంఘాలు, మహిళా స్టార్టప్‌లు, గ్రామీణ వ్యాపారవేత్తలు పాల్గొననున్నారు. దీపావళిని పర్యావరణహితంగా, స్వదేశీ ఉత్పత్తులతో ఆనందంగా జరుపు కుందామని ప్రిన్సిపాల్ వరలక్ష్మి పిలుపునిచ్చారు.

## ఈటల సమావేశానికి “బండి” వర్గీయులు దూరం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలో బిజెపి కార్యకర్త ఇంట్లో బిజెపి జాతీయ కార్యదర్శి మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ నిర్వహించిన విలేకరుల సమావేశా నికి బండి వర్గీయులు దూరంగా ఉన్నారు. హుజురాబాద్ పట్టణంలో ఎంపి ఈటల రాజేందర్ విలేకరుల సమావేశాన్ని నిర్వహిస్తారని ఒకరోజు ముందు గానే సమాచారం ఉన్నప్పటికి శుక్రవారం జరిగిన ఈటల పత్రిక విలేకరుల సమావేశానికి మాత్రం కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ వర్గానికి చెందిన నాయకులు ఎవరు హాజరు కాలేదు. పార్టీ నాయకులు కానీ, ఇతర పదవులున్న నాయకులు గాని హాజరు కాలేదు. కాగా వారికి సమాచారం లేదని అంటున్నారు. విలేకరుల సమావేశంలో మాత్రం ఈటల రాజేందర్ తో పార్టీలోకి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు అభివృద్ధి చెందాలి

## - గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్

సూర్య కరీంనగర్

తెలంగాణలో అత్యధిక శాతం జనాభా కలిగిన మున్నూరు కాపులు రాజకీయాలకతీతంగా ముందుకు సాగి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ కోరారు. శుక్రవారం కరీంనగర్ లోని మంకమ్మతోటలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర సభ్యత్వాన్ని గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ చేపించడం జరిగింది. అనంతరం గ్రంథాలయ సంస్థ



చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ మున్నూరు కాపులను సంఘటితం చేసి ఏకతాటిపై నడిపించేందుకు సభ్యత్వం ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి బలమైన శక్తిగా తయారు కావాలన్నారు. మున్నూరు కాపులు రాజకీయంగా, వ్యాపారంగా, విద్య పరంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసాల హరీష్ పటేల్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్ పటేల్, కుల బాంధవులు పాల్గొన్నారు.

# టాప్ర ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నా

సూర్య కరీంనగర్

నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎన్సిసిపిఏ), ఫోరం ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎఫ్ఓ సిపిఏ) పిలుపు మేరకు అఖిల భారత స్థాయిలో జరుగుతున్న పెన్షనర్స్ హక్కుల పోరాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ముందు పెన్షనర్ల ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి మెమోరాండమును జిల్లా రెవెన్యూ అధికారి బి వెంకటేశ్వర్లు కరీంనగర్ కి అందించినారు. ఇట్టి ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి టాప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు




డు చందుపట్ల జనార్దన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము మార్చి 2025లో కేంద్ర పౌర సేవలు సిసిఎస్ (పెన్షన్స్) సవరణలు-ఆర్థిక బిల్లు 2025 ఆమోదిస్తూ పెన్షనర్లను ఇబ్బందికి గురి చేసే విధంగా యాంటీ పెన్షనర్స్ వాలిడేషన్ క్లాసును తీసుకువచ్చి పెన్షనర్లను రెండు విధాలుగా విభజించే కుట్ర చేయడం పట్ల పట్ల తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేసినారు. పెన్షనర్స్ హక్కులను కాలరాచే ఈ యాంటీ పెన్షనరీ వాలిడేషన్ ఆర్థిక బిల్లును వెంటనే రద్దుచేసి రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారము సుప్రీంకోర్టులో డి ఎస్ నకారా 1982లో పెన్షనర్స్ హక్కులను సాధించిన విధంగా పెన్షనర్ హక్కులను కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈపీఎఫ్ పెన్షనర్స్‌కు కనీస పెన్షన్ 15000 చెల్లించాలని కోరినారు. ఈ కార్యక్రమములో తాప్రా కరీంనగర్ జిల్లా కోశాధికారి ఇరుమళ్ళ తిరుమలయ్య, నాయకులు తాటిపాముల కనకయ్య, నల్ల ప్రభాకర్ రెడ్డి, గౌరిశెట్టి సాంబయ్య, చొల్లేటి మల్లారెడ్డి, అరుకాల చంద్రమౌళి, భారత ప్రభాకర్, పోచమల్లు, కొండ రాజయ్య పాల్గొన్నారు.

## జమ్మికుంట మార్కెట్లో 6800 పత్తి ధర

సూర్య జమ్మికుంట

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం నాణ్యమైన విడిపత్తికి క్వింటాల్కు 6800 పలికింది. పత్తి మార్కెట్‌కు 123



వాహనాలలో 805 క్వింటాల విడిపత్తిని రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన వ్యాపారులు గరిష్ట ధర 6800, కనిష్ట ధర 5500, మోడల్ ధర 6500 రూపాయలతో కొనుగోలు చేశారు. సంచుల్లో పత్తి 34 క్వింటాలు రాగా గరిష్ట ధర 5300, కనిష్ట ధర 4500,మోడల్ ధర 5 వేల రూపాయలతో కొనుగోలు చేసారు. పత్తి వేలం పాటను మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరు స్వప్న సదానందం పర్యవేక్షించారు. ఆమె మాట్లాడుతూ రైతులు పత్తిని మార్కెట్కు తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని తెలిపారు. తేమ లేకుండా ఆరబెట్టిన పత్తిని తీసుకురావాలని అధిక ధరలు పొందాలని సూచించారు. శని, ఆదివారాలు సాధారణ సెలవులు ఉన్నందున తిరిగి సోమవారం మార్కెట్ ప్రారంభమవుతుంది అని చైర్ పర్సన్ తెలిపారు.

## ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం

సూర్య కరీంనగర్

లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320G ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా లైన్స్




క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ సౌజన్యంతో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి లయన్ పురుమల్ల శ్రీనివాస్-లయన్ లేడీ పురుమల్ల లలిత పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మంది పైగా అవసరార్థులకు అల్పాహార వితరణ చేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్ బట్టు రాజేందర్ అధ్యక్షులు,లయన్ కామ్ రెడ్డి నరసింహారెడ్డి కార్యదర్శి, లయన్ చింతల కిషన్ పటేల్ PZC,లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్,లయన్ కంటె శంకర్ RC,లయన్ మేచినేని రామేశ్వరరావు,లయన్ గుండోజు వేణు గోపాల్, గుండోజు లక్ష్మయ్య,లయన్ శ్రీపతి వెంకటేశం, లయన్ సీతా రామ్ రెడ్డి,లయన్ ఇనుగుర్తి రమేష్,లయన్ రావికంటి కృష్ణ కిషోర్,లయన్ గడప కోటేష్ కుమార్, డిస్ట్రిక్ట్ MOW కోఆర్డినేటర్ లయన్ అరికొంతం రవీందర్ రెడ్డి,లయన్ జిల్లా కృష్ణ,లయన్ ఆర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలపై బీఆర్ఎస్ 'బాకీ కార్డు' నిరసన

సూర్య కరీంనగర్



కరీంనగర్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బాకీ కార్డు ప్రచారాన్ని ప్రారంభించారు. కరీంనగర్ నగరంలోని గాంధీ చౌక్ వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేసి, ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ బాకీ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, ప్రజల మోసాన్ని బయటపెట్టేందుకు బీఆర్ఎస్ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ తరగతులు ప్రారంభం

సూర్య కరీంనగర్



కరీంనగర్ అశోక్‌నగర్‌లోని శక్తిసదన్‌లో వసతి పొందుతున్న వివిధ సమస్యల బాధిత మహిళల కోసం మహిళ ప్రాంగణం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ తరగతులను శుక్రవారం జిల్లా సంక్షేమాధికారి సరస్వతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాంగణం డిఎం సుధారాణి, శక్తి సదన్ సూపరింటెండెంట్ రమాదేవి, డిహెచ్ఈడబ్ల్యు కో- ఆర్డినేటర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృతిక పూజలు

సూర్య కరీంనగర్

కరీంనగర్ నగునూర్‌లోని పరివార సమేత శ్రీ దుర్గా భవానీ ఆలయంలో కృతిక నక్షత్రం సందర్భంగా శుక్రవారం శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామి వారికి ఫలపంచామృతాభిషేకం, విశేష హరతులు, ప్రత్యేక పూజలను ఆలయ పూజారులు నిర్వహించారు.



ఈ పూజల్లో ఆలయ కమిటీ భాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గిన్నిస్ రికార్డు విజేతలకు సన్మానం

సూర్య కరీంనగర్

59వ డివిజన్ ముక్రంపుర పార్టీ కార్యాలయంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, బుద్ధి ధర్మా గిన్నిస్ బుక్ రికార్డులు



సాధించిన అన్వర్ ఖాన్, అర్మాన్ ఖాన్, ఫర్హాన్ ఖాన్‌లను సిటీ కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మాజీద్ అలీ ఆధ్వర్యంలో సన్మానించారు. చెన్నైలో జరిగిన వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ కార్యక్రమంలో వీరు గిన్నిస్,బుద్ధి ధర్మా మెడల్, సర్టిఫికేట్‌లు అందుకున్నారు. దేశానికి, తెలంగాణకు గర్వకారణంగా నిలిచారని మాజీద్ అలీ తెలిపారు.

## ఎంబిబిఎస్‌లో సీట్ సాధించిన ఎస్విజెసి కళాశాల విద్యార్థి

సూర్య కరీంనగర్

నగరంలోని శ్రీ వెంకటేశ్వర బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్నా వంగల అమూల్య ఎంబిబిఎస్‌లో అత్యున్నత ర్యాంక్ సాధించి సిద్దిపేటలో సీటు సాధించిన కరీంనగర్ జిల్లా నాగుల మాల్యాలలో



రవీంద్ర చారి దంపతులకి జన్మించిన అమూల్యని ఎస్విజెసి చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డిలు శాలువ మెమెంటోతో సత్కరించి అభినందనలు తెలియజేసారు. అమూల్య తల్లితండ్రులకి శుభకాంక్షలు తెలియజేసారు.

## కరాటేలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన సెయింట్ జార్జ్ విద్యార్థులు

సూర్య కరీంనగర్

ఈనెల గురువారం 9వ తేదీన కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎస్ జి ఎఫ్ ఐ జిల్లా స్థాయి కరాటే పోటీలు నిర్వహించగా సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(CBSE) నుండి 22 విద్యార్థులు పాల్గొని U-14 విభాగంలో



కృషిత్, ప్రమోద్ మణి కుమార్‌లు ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయినట్లు తెలిపారు. తదుపరి ఉమ్మడి జిల్లా స్థాయి కరాటే టోర్నమెంట్ ఎంపిక పోటీలు ఈ నెల 12న గోదావరిఖనిలో జరగనున్న వాటిలో పాల్గొంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను అభినందిస్తూ కరాటే కోచ్ వేణుగోపాల్‌ని విద్యార్థులను, నేటి ఎంతో సహకరించినటువంటి తల్లిదండ్రులను అభినందిస్తూ తదుపరి పోటీలలో అద్భుతమైన ప్రదర్శన కార్యదర్శి ఇంకా ముందుకు వెళ్లాలని కోరుతూ అభినందనలు తెలిపారు.

## SGF జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలు

సూర్య కరీంనగర్

కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో SGF ఆధ్వర్యంలో అండర్ 14,17 బాలబాలికల జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో ఉత్సాహం, ఏకాగ్రతను పెంచుతాయని తెలిపారు. జిల్లాలోని 30 పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాబోయే జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు SGF ప్రతినిధులు తెలిపారు.



# చైర్మన్ కుర్చీ కోసం కుట్రలు

## - సెస్ చైర్మన్ చిక్కాల పై అవిశ్వాసానికి అడుగులు?

## - అవినీతి అధికారుల ఆటలు సాగనివ్వనందుకేనా.. సొంత పార్టీ నేతలే పొగ పెడుతున్నారా..

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థ సెస్ చైర్మన్ చిక్కాల రామారావుకు చిక్కులు ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. సంస్థ చైర్మన్గా చిక్కాల రామారావును తొలగించేందుకు కొంత మంది డైరెక్టర్లు,ఆ సంస్థ మాజీ ఉద్యోగులు, ప్రస్తుత ఉద్యోగులు కలిసి కుట్రలు పన్నుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సహకార విద్యుత్తు రంగంలో దేశంలోనే సంస్థ పేరు ప్రఖ్యాతులు కలిగి ఉంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వినియోగదారులకు ఉత్తమ విద్యుత్ సేవలు అందిస్తూ లాభాల బాటలో ప్రయాణిస్తుంది. అలాంటి సెస్ సంస్థలో ప్రస్తుతం కుర్చీలాట మొదలైనట్టు సమాచారం. మూడు సంవత్సరాల క్రితం పదవీ బాధ్యతలు చేపట్టి, ప్రస్తుత పాలకవర్గానికి అధ్యక్షులుగా చిక్కాల రామారావు కొనసాగుతున్నారు. అయితే గత కొంతకాలంగా ఆయన అవినీతికి పాల్పడుతున్నారంటూ సంస్థలోని కొంతమంది ఉద్యోగులతో పాటు మాజీ ఉద్యోగులు, డైరెక్టర్లు తెర వెనుక ఉండి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. మరో రెండు సంవత్సరాల పదవీకాలం ఉన్న నేపథ్యంలో సెస్ చైర్మన్ పై అవిశ్వాశానికి అడుగులు పడుతున్నట్టు సమాచారం.

**- అధికారుల ఆటలు సాగనివ్వనందుకేనా..**

మరోవైపు సెస్ సంస్థలో అవినీతిని అరికట్టినందుకే కొంతమంది మాజీ ఉద్యోగులు, ప్రస్తుత ఉద్యోగులు, డైరెక్టర్లు కక్షకట్టి చైర్మన్ పై దుష్ప్రచారం చేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. చైర్మన్గా పదవి బాధ్యతలు చేపట్టిన అప్పటినుండి సంస్థలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా,నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సంస్థ లావాదేవీలు జరుగుతున్నాయని చిక్కాల రామారావు పదేపదే పలు సమావేశాల్లో వెల్లడించారు. మొత్తం సెస్ సంస్థ ఆస్తులే 330 కోట్లు ఉండవని,అలాంటిది తాను 330 కోట్లకు పైగా అవినీతి పాల్పడ్డట్లు





కొంతమంది చేస్తున్న దుష్ప్రచారంపై సైతం ఆయన విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సంస్థలో జరిగే లావాదేవీలపై అన్ని రకాల ఆడిట్లు నిర్వహించి జనరల్ బాడీ మీటింగ్ లో సి ఏ ల ద్వారా తేటతెల్లం చేసినప్పటికీ అవినీతిపై కొంతమంది డైరెక్టర్లతోపాటు సంస్థ ఉద్యోగులు కూడా దుష్ప్రచారం చేయడం పై కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్పీడీసీఎల్ నిబంధ నలు, తీర్మానం (అడాప్షన్) ఆధారంగానే మెటీరి యల్ కొనుగోలు చేసే వీలుండగా వీటిపై కూడా తప్పుడు కథనాలతో సంస్థ సభ్యులను పక్కదారి పట్టిస్తున్న వైనంపై ఆయన విలేకరుల సమావే శాల్లో వివరణ ఇచ్చారు. ఇటీవల 50 లక్షల మెటీరియల్కు టెండర్లు పిలవగా 32 లక్షల మెటీరియల్ మాత్రమే కొనుగోలు చేసి నిలిపివే శారు. అలాగే 2500 ఎర్త్ పైపులు ఎన్పీడీసీఎల్ పర్చేస్ ఆర్డర్ ద్వారా ఎన్పీడీసీఎల్ కు సరఫరా చేసిన సరఫరాదారుడికే పాలకవర్గ తీర్మానం ద్వారా ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. దానిలో 1258 ఎర్త్ పైపులు సరఫరా జరిగిన తరువాత ఈ పైపుల సరఫరా నిలిపివేయడం జరిగిందని తెలిపారు. మెటీరియల్ కొనుగోలు కు సంబంధించి స్టోర్స్ ఇండెంట్ ద్వారా పర్చేజ్ సెలక్షన్ కు ప్రతిపాదనలు వచ్చిన తర్వాత ఆ ప్రతిపాదనలను మేనేజింగ్ డైరెక్టర్ కు సమర్పిస్తారు. మేనేజింగ్ డైరెక్టర్ ముగ్గురు డైరెక్టర్ల పర్చేజ్ కమిటీకి సమర్పిస్తారు. పర్చేజ్ కమిటీ, మేనేజింగ్ డైరెక్టర్ ఆమోదం తెలిపిన అనంతరం మాత్రమే ఆ ప్రతిపాదనలను చైర్మన్ ఆమోదం కోసం పంపిస్తారు. ఇంత మొత్తంలో ఆ ఫైల్ ప్రాసెసింగ్ జరిగినప్పటికీ ఈ విషయాన్ని గమనించకుండా కేవలం చైర్మన్ మాత్రమే కొనుగోలు చేసినట్టు దుష్ప్రచారం చేయడం హాస్యాస్పదమని చిక్కాల అనేక సమావేశాల్లో తెలిపారు.

**- సొంత పార్టీలోనే ప్రత్యర్థులు, నిశితంగా గమనిస్తున్న అధిష్టానం**

ప్రస్తుతం సేస్ పాలకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకుల చేతిలో ఉంది. చైర్మన్గా వ్యవహరిస్తున్న చిక్కాల రామారావుతో పాటు మెజారిటీ డైరెక్టర్లు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారే. అయితే ప్రస్తుతం సేస్ చైర్మన్ పై అవిశ్వాసానికి పావులు కదుపుతున్న వారు సైతం బిఆర్ఎస్ కు చెందిన డైరెక్టర్లే కావడం విస్మయానికి గురిచేస్తుంది. తెర వెనుక ఉంటూ చైర్మన్ చిక్కాల రామారావుపై ఆరోపణలు చేస్తూ అవిశ్వాసం దిశగా అడుగులు వేస్తున్నారన్నది ప్రస్తుతం సిరిసిల్లలో జరుగుతున్న చర్చ. మరోవైపు సెస్ సంస్థలో జరుగుతున్న పరిణామాలను బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం నిషితంగా గమనిస్తోంది.అయితే ఈ విషయంలో పార్టీ పెద్దలు జోక్యం చేసుకోకపోవడం మాత్రం కోసమెరుపు. ఒకవేళ అవిశ్వాసమే నిజమై సెస్ చైర్మన్ గనుక మారితే డైరెక్టర్ గా కొనసాగుతూ కొత్త పాలకవర్గానికి చిక్కాల రామారావు చుక్కలు చూపిస్తారా అనేది వేచి చూడాల్సిందే.



# శ్రీ మహా శక్తి దేవాలయంలో వైభవం గా సంకష్ట చతుర్దశి వేడుకలు

## - వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పట్టణం లోని మహిమాన్విత భవ్య, దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో శుక్రవారం రోజున సంకష్టి చతుర్దశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. సంకష్ట సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజ , గణపతి హోమ కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. ఆయా ప్రత్యేక పూజ, గణపతి హోమ కార్యక్రమాల్లో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ లతోపాటు అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పోలీసు సిబ్బంది, హోం గార్డ్స్కు

# రేయిన్, శీతాకాలపు స్వెటర్‌లను పంపిణీ చేసిన పోలీస్ కమీషనర్

**సూర్య కరీంనగర్**



వర్షాకాలం, చలికాలం నేపథ్యంలో విధుల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ శుక్రవారం కమీషనరేట్ పరిధిలోని 300 మంది హోం గార్డ్స్కు రేయిన్‌కోర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ "వర్షాకాలంలో, చలికాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఈ రేయిన్‌కోర్ట్స్, శీతాకాలపు స్వెటర్ లను సద్వినియోగం చేసుకోవాలి. విధి నిర్వాహణలో వీటిని అవసరమైనప్పుడు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) భీంరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రజినీకాంత్ , శ్రీధర్ రెడ్డి హోం గార్డ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యం

## - "శుక్రవారం సభ"లో కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మనం పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. పోషణ మాసంలో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోతిరాంపూర్ హై స్కూలులో శుక్రవారం సభ, విద్యార్థులతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.దీనికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పోషకాహారం పై అవగాహన పెంచుకొని వంట చేయాలని మహిళలకు సూచించారు.మనం తినే ఆహారం ద్వారా అందే పోషకాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.ఈ రోజుల్లో చాలామంది అధిక బరువుతో బాధపడుతుండటానికి ప్రధాన కారణం అధికంగా నూనె, తీపి వినియోగించడమేనని పేర్కొన్నారు.తక్కువ అన్నం ఎక్కువ కూరలు తీసుకోవాలన్నారు.లింగ వివక్ష చూపకుండా పిల్లలకు ఇంటి పనులు, వంట పనులతో పాటు ఆరోగ్యకర ఆహారం తయారు చేసే(వండే) విధానం నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.పాలిచ్చే తల్లులు తప్పనిసరిగా ఐరన్ కాల్షియం, మాత్రలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐరన్, కాల్షియం మాత్రలు ఉచితంగా ఇస్తారని 30 ఏళ్లు దాటిన మహిళలు ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లివైద్య పరీక్షలు



చేయించుకుంటూ అవసరమైన మాత్రలు తీసుకోవాలని సూచించారు.అంతకుముందు ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు ఆకుకూరలు, కూరగాయలతో తయారు చేసిన ఆహార పదార్థాల ప్రదర్శనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల ప్రయోజనాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేను సైతం ఎన్జీవో ఆధ్వర్యంలో ఫెస్టివల్ లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ పాలనను, జిల్లాలో ప్రవేశపెట్టిన కార్యక్రమాలను వివరిస్తూ పాఠశాల హెచ్ఎం ఆలపించిన పాట అందర్నీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో డీఎంహెచ్వో వెంకటరమణ, సీడీపీఓ సబిత మెప్మా పిడి స్వరూప రాణి, వైద్యాధికారి సనా, ఎన్జీవో ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న లడ్డూ నాణ్యతపై భక్తుల ఆరోపణ

## - దుర్వాసన, బూజు ఉన్నట్లు ఎఫ్ఎస్ఓకు భక్తుడి పిర్యాదు

## - లడ్డూలు పరిశీలించిన బీజేపీ నాయకులు

## - వదంతులు సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటాం - ఈవో ఎల్ రమాదేవి

**సూర్య, వేములవాడ**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ లడ్డు ప్రసాదం నుండి శుక్రవారం దుర్వాసన, బూజు ఉన్నట్లు భక్తులు ఆరోపించారు.దీనిపై ఓ భక్తుడు ఫుడ్ సేఫ్టీ అధికారులకు పిర్యాదు చేశాడు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక బిజెపి నాయకులు లడ్డు ప్రసాద విక్రయ కేంద్రంలోని లడ్డూలను పరిశీలించి, పంపిణీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు ఎంతో భక్తి శ్రద్ధ శ్రద్ధలతో స్వీకరించే లడ్డు తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, భక్తులకు రుచికరమైన లడ్డులను అందించాలని అధికారులకు తెలిపారు. దీనిపై ఆలయ ఈవో రమాదేవి స్పందిస్తూ, లడ్డూల నుంచి ఎలాంటి దుర్వాసన రాలేదని, కేవలం విక్రయ కేంద్రం బయట ఉన్న పాత లడ్డు డబ్బాల నుండి వస్తున్న వాసనను భక్తులు లడ్డూల నుండి వస్తున్నట్టు పొరపాటు పడినట్లు ప్రాథమికంగా అంచనా వేశామని, కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని, వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.







# అభివృద్ధి అధికారికి షోకాజ్ నోటీసు

**- మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ ఆదేశం.**

**- కలెక్టర్ హెచ్చరించినా, స్థానిక మంత్రి ప్రయత్నించిన అధికారి తీరు మారాలే.**

**- ఇప్పటికైనా ఆ అధికారి బదిలీ అయ్యేనా..?**



**సూర్య, చిగురుమామిడి.**

చిగురుమామిడి మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో బి. మధుసూదన్‌కు జిల్లా ప్రజా పరిషత్ కరీంనగర్ అధికారులు షోకాజ్ నోటీసు జారీ చేశారు. జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయం విడుదల చేసిన ఆదేశాల ప్రకారం, 3వ వార్డు చిగురుమామిడి గ్రామం 14వ వార్డు రెకొండ గ్రామం రిజర్వేషన్ వివరాలను తప్పుగా నమోదు చేయడంతో పాటు, గెజిట్ ప్రచురణ తర్వాత కూడా పొరపాట్లు సరిచేయడంలో నిర్లక్ష్యం వహించారని నోటీసులో పేర్కొన్నారు.పత్రంలో, గవర్నమెంట్ ఆదేశాల ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు వెనుకబడిన వర్గాలకు ఇవ్వాలని ఉన్నప్పటికీ, ఆయన తప్పుగా రికార్డు చేసినట్లు వివరించారు. గతంలో పంచాయతీ సెక్రటరీలు ఆయనపై మానసిక వేధింపులు, దుర్భాషలు వాడుతున్నారంటూ ఫిర్యాదు చేసిన విషయాన్ని కూడా అధికారులు గమనించినట్లు వెల్లడించారు. జిల్లా ప్రజాపరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సంతకం చేసిన ఈ నోటీసులో, మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**- కలెక్టర్ హెచ్చరించినా, స్థానిక మంత్రి ప్రయత్నించినా. అధికారి తీరు మారాలే.**

మహిళా కార్యదర్శుల పై బెదిరింపులు, జీతం కట్ చేయడం తప్పుడు ప్రచారంతో విసిగిపోతున్నారంటూ ప్రజలు, ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేసారు. మహిళా కార్యదర్శులను వేధించడం జీతంలో నుండి కోతలు కోయడం ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ మహిళా కార్యదర్శిల ఆవేదన,కలెక్టర్ హెచ్చరించినా, స్థానిక మంత్రి ప్రయత్నించినా,అధికారి తీరు మారకపోవడం ఆందోళన కలిగించింది. సమస్యలు వినకపోవడం, కార్యాలయానికి హాజరు కాకపోవడం, మహిళా కార్యదర్శులను ఇబ్బందులు పెట్టడం, లంచాలు డిమాండ్ చేయడం, మీడియాను దగ్గర పెట్టుకొని ప్రభుత్వం నుండి వచ్చిన నిధుల నుండి సీనియర్ మీడియా మిత్రులకు పింఛన్లు పెట్టియడం ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకొని ఆక్రమించుకొనుటకు ఎంపీడీవో ప్రోత్సహించిన దాఖలు ఎన్నో ఉన్నాయి తనకు అనుకూలంగా కార్యదర్శుల పై వ్యతిరేక వార్తలు రాపించి ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించేవాడు. మహిళా కార్యదర్శులు అతని మాట వింటేనే అనుకూలం లేకపోతే వేధింపులే కారణం. సీనియర్ మీడియా మిత్రులతోటి అక్రమ దందాలు, మండలంలోని ఎంపీడీవో,సీనియర్ మీడియా మిత్రులదే హవ, మీడియా ఎలా చెప్తే అలా పాటించే అధికారి మా వద్దంటున్నా మండల ప్రజలు. ఎంపీడీవోకు అనుకూలంగా వచ్చిన వార్త పెట్టి దీని పై వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసి మరుసటి రోజు కార్యదర్శులకు ఇస్తున్నాడు. మహిళా కార్యదర్శులను వేధిస్తున్నాడు అని గతంలో ఎంపిడివో పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికే హెచ్చరించినా ఫలితం లేకపోయింది. స్థానిక మంత్రి కూడా బదిలీకి ప్రయత్నించగా మరో నియోజకవర్గం "మాకు అలాంటి అధికారి వద్దు" అంటూ నిరాకరించింది. ఇప్పుడైనా ఈ అధికారి బదిలీ అయ్యేనా, సస్పెన్స్ అయినా, ఆయన తీరు మారేన,వేచిచూడాలి.

# రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోళ్లు జరగాలి

**- గత రెండు సీజన్ లో రికార్డు స్థాయి లో కొనుగోలు - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



గత రెండు సీజన్ లలో రికార్డు స్థాయి లో ధాన్యం కొనుగోలు జరిగిందని, ఈ సారి కూడా పక్కా ప్రణాళికతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరగాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. వానాకాలం పంట కొనుగోలుకు సంబంధించి సివిల్ సప్లై, డిఆర్డీఓ, మార్కెటింగ్, మార్కుఫెడ్, జిల్లా, మండల, గ్రామ స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు, గన్ని గోదాం ఇంచార్జిలు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ లతో శుక్రవారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో వరి ధాన్యం కొనుగోలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2025-26 సంవత్సరానికి సంబందించి జిల్లాలో 3.15 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు అయ్యిందని, 7.50 నుండి 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కి వస్తుందని అంచనా వేసి అందుకు తగ్గ ఏర్పాట్లు చేశామన్నారు. కనీస మద్దతు ధర గ్రేడ్ 'ఏ' - 2389 రూపాయలు కాగా బోనస్ గా కింటల్ కి 500 రూపాయలు చెల్లించడం జరుగుతుందని, అలాగే సాధారణ రకంకి 2369 రూపాయల మద్దతు ధర ఉందన్నారు వరి ధాన్యం కొనుగోలు కోసం ఐకేపీ 137, పాక్స్ 283, మెప్మా 1,కేంద్రాలను, మొత్తం 421 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.ప్రతి కేంద్రం లో కొనుగోలు కి సంబంధించిన రిజిస్టర్ లు,తేమ యంత్రాలు,ప్యాడి క్లీనర్లు,వేయింగ్ యంత్రాలు,టార్పాలిన్ మొదలగు వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఏ రోజు వచ్చిన ధాన్యం అదే రోజు కొనుగోలు అవ్వాలని రైతులు వెయిటింగ్ చేసే పరిస్థితి ఉండకూడదన్నారు. ప్రతి కేంద్రం లో అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, అన్ని రిజిస్టర్ లు అప్ డేట్ గా ఉండే విధంగా మెయింటైన్ చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రదర్శించాలన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా నిర్వాహకులు తగు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, డిఆర్డీవో రఘువరన్, డి ఎస్ వో జితేందర్ రెడ్డి, డిఎంవో సివిల్ సప్లై జితేంద్ర ప్రసాద్, మార్కెటింగ్ అధికారి ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెటా ఫండ్ ప్రో కేసులో నిందితుల అరెస్ట్.

**- అధిక లాభాలు, విదేశీయాత్రల మాయ మాటలు నమ్మి మోసపోవద్దు.**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.**




**సూర్య, జగిత్యాల**

తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయి అంటూ విదేశీ ప్రయాణాల, యాత్రల ఆశ చూపించి ప్రజల నుండి డబ్బులు తీసుకున్న మెటా ఫండ్ ప్రో ఆన్లైన్ ట్రేడింగ్ యాప్ నిర్వాహకులు కస్తూరి రాకేష్ కుమార్, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, వీరబత్తిని రాజు లను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం నిందితులు మెటా ఫండ్ ప్రో అనే అప్ ను క్రియేట్ చేసి ఒక లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే మూడు లక్షల రూపాయలు వస్తాయని, అదేవిదంగా ఎక్కువ మందిని జాయిన్ చేపిస్తే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు, విదేశీ యాత్రలు ఉచితంగా చేయవచ్చు అని గొలుసుకట్టు వ్యాపారం పేరుతో అమాయక ప్రజల నుండి డబ్బులు వసూల్ చేసినారు. ఇట్టి డబ్బులను క్రిప్టో కరెన్సీ లో ఇన్వెస్ట్ చేసి పెద్ద మొత్తం లో లాభాలను ఆశించవచ్చు అని మూకుమ్మడిగా కొడిమ్యాలకు చెందిన ముగ్గురు వద్ద నుండి సుమారు 20 లక్షల రూపాయలు వసూలు చేసి వారికి మూడింతల లాభం వస్తుందని గోవా, సింగపూర్, దుబాయ్ వంటి దేశాలకు ఉచితంగా టూర్ పంపిస్తామని ఆశ చూపి ఎటువంటి డబ్బులు వారికి ఇవ్వకుండ మోసం చేసినారు. అప్ ను క్లోజ్ చేయగా, పెట్టుబడి పెట్టిన అనేక మంది బాధితులు నష్టపోయినారు. ఇందుకు గాను కొడిమ్యాల కు చెందిన బాధితురాలు పిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి తిరుపతిరెడ్డి, రాజు లను గతంలోనే అరెస్ట్ చేసి కోర్ట్ కు పంపించనైనది, ఇన్వెస్టిగేషన్ లో భాగంగా ప్రధాన నిందితుడు రాకేష్ కుమార్ ను శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది. నిందితుడు నుండి లక్ష రూపాయల నగదు, లాప్టాప్, బ్యాంకు పాస్ బుక్కులు ఏటీఎం కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు గొలుసు కట్టు వ్యాపారం పేరుతో క్రిప్టో కరెన్సీ లో ఇన్వెస్ట్ చేసి అధిక మొత్తంలో లాబాలను అందిస్తామని , విదేశీ టూర్లకు పంపిస్తామని చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దు అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. మీడియా సమావేశంలో డిఎస్పి రఘు చందర్, మల్యాల సి.ఐ రవి, కోడిమ్యల ఎస్సై సందీప్ పాల్గొన్నారు.

## బద్దిపల్లిలో హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన సుడా చైర్మన్

**సూర్య, కరీంనగర్**



బద్దిపల్లి ఇందిరమ్మ కాలనీ నుండి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డులో, ఆలయం పైన సుడా నిధులు పది లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక నాయకుల, ప్రజల కోరిక మేరకు పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని సుడా నిధులతో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఇవే కాకుండా ఇతర నిధులతో కూడా పనులను వేగవంతం చేస్తూ ఒకవైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంజాల స్వామి గౌడ్,కోడూరి శ్రీనివాస్ గౌడ్,ఉప్పు తిరుపతి,బత్తిని గణేష్,మునిగాల శ్రీనివాస్,భూపతి, తాండ్ర రాజు,సందీప్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డి పేట పోచమ్మ దేవాలయానికి పలువురు విరాళాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్:**

హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలోని పోచమ్మ దేవాలయానికి శుక్రవారం పలువురు విరాళం అందజేసినట్లు గ్రామ మాజీ సర్పంచ్ తాటికొండ పుల్లాచారి తెలిపారు. మంకమ్మపల్లి గ్రామానికి చెందిన బాలసాని తేజశ్రీ, రజినీకాంత్ దంపతులు 50,016 రూపాయలు, జాన్పవి గ్యాస్ ఏజెన్సీ అధినేత సంగి%శీ% రాజేందర్ - శృతి దంపతులు 10,016 రూపాయలు దేవాలయ అభివృద్ధి కోసం దేవాలయ కమిటీకి విరాళంగా అందించారని తెలిపారు. మహిమ గల పోచమ్మ తల్లి దేవాలయ అభివృద్ధి కోసం విరాళాలు అందించిన వారికి పోచమ్మ దీవెనలు ఉంటాయని పుల్లాచారి అన్నారు.



## వేతనాల కోసం ఉద్యోగుల వినూత్న నిరసన

**సూర్య, హుజురాబాద్**




తమ వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం పట్ల నిరసిస్తూ హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో పని చేసే వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు శుక్రవారం ఆసుపత్రి ముందు మౌన ప్రదర్శన చేసి వినూత్నంగా నిరసన తెలిపారు. వేతనాలు సక్రమంగా అందక పోవడంతో తమ ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ప్లకార్డులు చేత పట్టుకొని నిశ్శబ్దంగా నిరసన తెలిపారు. ప్రభుత్వ వైఖరి వల్ల తాము, తమ కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. వేతనాలు ఆలస్యం వల్ల కష్టాలు పడుతున్నామని, వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిజిఎ ఈయు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వాతి, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల డిమాండ్ల సాధనకు ధర్నా

**సూర్య, కరీంనగర్**

8వ పే కమిషన్‌ను వెంటనే నియమించాలని, పాత పెన్షనర్లకు నష్టం కలిగించే వ్యాలిడేషన్ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా కేంద్ర పెన్షనర్ల సంఘాలు ఢిల్లీలో మార్చ్ టు పార్లమెంట్ నిర్వహించాయి. దీనికి అనుగుణంగా కరీంనగర్ హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదుట స్థానిక పోస్టల్ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు యం.లక్ష్మి ప్రతి నేతృత్వం వహించగా, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామేశం, కార్యదర్శి చంద్రమోహన్, నాయకులు చంద్రమౌళి, ఆదిరెడ్డి, నర్సింగరావు, రాజయ్య, ప్రభాకర్, హనీఫ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# సిఎంఆర్ఎఫ్ చెక్కుల మాయం

## - లబ్ధిదారులకు నష్టం.... అధికారుల నిర్లక్ష్యం

**సూర్య, శంకరపట్నం**

రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక సహాయం అందించేందుకు సిఎం సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా అనారోగ్యంతో చికిత్స పొందిన వారికి నిధులు మంజూరు చేస్తోంది. అయితే శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన కేతిరి శ్రీనివాస్ రెడ్డి, చింతం తిరుపతి ల సిఎంఆర్ఎఫ్ చెక్కులు గల్లంతవడంతో లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెక్కులను ఎవరు మాయం చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేతిరి శ్రీనివాస్ రెడ్డి 2023లో కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది, సిఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆరా తీయగా చెక్కు రాని విషయం తెలిసింది. హైదరాబాద్



సచివాలయంలో విచారణలో ఆయన పేరిట 31,500 రూపాయల చెక్కును ఎవరో డ్రా చేసుకున్నట్లు రికార్డులు చూపించాయి. అయితే తాను ఆ డబ్బులు తీసుకోలేదని, మరెవరో తన పేరిట దోచుకున్నారని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఇదే గ్రామానికి చెందిన చింతం తిరుపతి కూడా సిఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా ఆయన పేరిట 60,000 రూపాయల చెక్కు (నంబర్ 874136) 2025 ఫిబ్రవరిలో ఎవరో డ్రా చేసుకున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో సరైన విధానాలు పాటించకపోవడం లేదా కొందరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి ఈ చెక్కులను దోచుకుంటున్నారా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. బాధితులు తమకు మంజూరైన నిధులపై సమగ్ర విచారణ జరపాలని కోరుతున్నారు.



## రిజర్వేషన్లను అడ్డుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే.

**సూర్య ఎలిగేడు**

బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని బిజెపి నాయకులు విమర్శించారు. బీసీ బిల్లుకు వ్యతిరేకంగా హైకోర్టు స్టే విధించడానికి నిరసిస్తూ శుక్రవారం ఎలిగేడు మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరిగితే భారతీయ జనతా పార్టీ ఊరుకోబోదని హెచ్చరించారు. ఈ బి జె పి జిల్లా ప్రధాన కార్యదర్శి గర్రెపల్లి పల్లి నారాయణస్వామి,నాయకులు కొత్తిరెడ్డి వేణుగోపాలరెడ్డి, అడ్డగుంట తిరుపతి, మల్లారపు అంజయ్య, ఇల్లందుల పర్శరాములు, బోగే కిరణ్, చిట్టి వేణి, రాజకుమార్,ఎల్ల శంకర్, కోడూరి శ్రీనివాస్, ఊర జగన్నాథ్ రావు, గడ్డం సతీష్ రెడ్డి, బద్దం మల్లారెడ్డి,ఆసంపల్లి రవి,మడ్లపల్లి నారాయణ, కోట కనుకయ్య, రంగు మణికంఠ,మాదవు రాకేష్, రెచవేణి రమేష్, పూరేళ్ళ శరత్ గౌడ్,మ్యాదరవేణి రవీందరు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదు.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

బీసీలకు రిజర్వేషన్ కల్పించడానికి కాంగ్రెస్కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ హైకోర్టు స్టే విధించడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా శుక్రవారం పెద్దపల్లిలో బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ హైకోర్టులో స్టే విధించడానికి రాష్ట్ర ప్రభుత్వ విధానాలే కారణమని అన్నారు.ప్రజల మనోభావాలతో కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని, ప్రతీ అంశాన్ని ఓట్లతో ముడిపెట్టి చూడటం కాంగ్రెస్ సర్కారుకు అలవాటేనని ఎద్దేవా చేశారు. అత్యున్నత న్యాయ స్థానాల్లో కేసు నిలవదని తెలిసే ముఖ్యమంత్రి రేవంతరెడ్డి స్థానిక ఎన్నికలకు ముందు బిసి రిజర్వేషన్ల అంశాన్ని లేవనెత్తారని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైన బుద్ధిమార్చుకొని కేవలం బీసీల కు లబ్ధి చేకూరేలా మాత్రమే చట్టాలను రూపొందించాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో సందర్భంగా రాజీవ్ రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. ఈ రాస్తారోకోలో నాయకులు శిలారపు పర్వతాలు, పల్లె సదానందం, పర్స సమ్మయ్య, వెల్మలపల్లి శ్రీనివాసరావు, బెజ్జంకి దిలీప్, శివంగారి సతీష్, రాజం మహంతకృష్ణ, జెట్టి రాజు, వేల్పుల లక్ష్మీనారాయణ, మోర మనోహర్, భూషనవేన శ్రీనివాస్ గౌడ్, పెంజర్ల రాకేష్, పాల్గొన్నారు.



## వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య ఘటనలో నిందితునికి ఎనిమిది సంవత్సరాల జైలు శిక్ష.

**సూర్య జగిత్యాల**




వరకట్న వేధింపులకు గురిచేసి మహిళ ఆత్మహత్యకు కారకుడైన ఆమె భర్త గుంబె భాను(30) కి జగిత్యాల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి రత్న పద్మావతి 8 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా రెంజెర్ల మండలం, వీరన్నగుట్ట గ్రామ ను కి చెందిన ర్యాపని చెన్నయ్య కూతురు గుంబె పావని ఏ గంగామణి ని జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గుంబె భానుతో వివాహం జరిగింది. కొంత కాలం తరువాత భాను 20,000 రూపాయల అదనపు కట్నం తీసుకొని రమ్మని పావని ని శారీరకంగా, మానసికంగా వేదించసాగాడు. కుల పెద్దలు సమక్షం లో పంచాయితీ జరిపిన భాను ప్రవర్తనలో మార్పు రాకపోగా పావని ని మరింత వేధించడం మొదలుపెట్టాడు. ఈ వేధింపులు భరించలేక పావని తన జీవితం పై నిరాశతో2019 మే 3న లక్ష్మీపూర్ తన అత్తమామ ఇంట్లో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంది . మృతురాలి తండ్రి ర్యాపని చెన్నయ్య ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి ని%శీ%దితుడు అయిన గుంబె భాను ను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశ పెట్టారు. సాక్షులను విచారించి నిందితుని పై నేరం రుజువు కావడం తో అతనికి 8 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ జగిత్యాల ప్రిన్సిపల్ డిస్టిక్ సెషన్స్ జడ్జ్ రత్న పద్మావతి శుక్రవారం తీర్పు వెలువరించారు.

పై కేస్ లో నిందితుకి శిక్ష పడటంలో కృషి చేసిన పీ.పీ మల్లేశం , అప్పటి ఇన్వెస్టిగేషన్ డిఎస్పిలు ఎం.వెంకటరమణ, పి.వెంకటరమణ , ఎస్.ఐ సతీష్ , సి ఎం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ నరేష్, సి ఎం ఎస్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## మహిళలు రక్షణ చట్టాల గురించి తెలుకోవాలి.

**సూర్య నారంగాపూర్**

మహిళలు రక్షణ చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని ఏపీఎం చంద్ర కళ అన్నారు.మహిళ సాధికారత ఆధ్వర్యంలో భాగంగా భేటీ బచావో పథకంలో భాగంగా జాగృతి మండల సమాఖ్య లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆడపిల్ల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి వివరించారు. మొబైల్ వాడకం,సోషల్ మీడియా దుష్ప్రభావం గురించి, బాల్యవివాహాల నిషేధ చట్టం గురించి అవగాహన కల్పించారు.మహిళల రక్షణ చట్టాల హెల్ప్ లైన్ నెంబర్ ల 100,112,181,14567,1098,1908,1930 సఖి సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ ,సీనియర్ సిటిజన్స్ గురించి సైబర్ క్రైమ్ గురించి,డ్రగ్స్ గురించి, షి టీమ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీసీ లు లావుద్య రమేష్, బెక్కం ప్రభాకర్,హరిత, షి టీమ్ మెంబర్ పూజిత తదితరులు పాల్గొన్నారు.

## రెస్టారెంట్ సిబ్బంది పై దాడి

**సూర్య, హుజూరాబాద్**

హుజూరాబాద్ పట్టణంలోని నిర్వాణ రెస్టారెంట్ సిబ్బంది పై గురువారం రాత్రి కొందరు వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు. రెస్టారెంట్ నిర్వాహకుల కథనం ప్రకారం... గురువారం రాత్రి రెస్టారెంట్లు మూసివేసే సమయంలో ముగ్గురు వ్యక్తులు భోజనానికి వచ్చారని, వారికి భోజనం చేసిన పిదప బయటకు వెళ్లకపోవడంతో సిబ్బంది వారి ని హోటల్ మూసివేస్తాము బయటకు వెళ్ళండి అని కోరడంతో ఆగ్రహం చెందిన వారు తమ అను చరులకు ఫోన్ చేసి వారితో కలిసి హోటల్ సిబ్బంది పై దాడి చేశారని అన్నారు. ఈ దాడిలో ముగ్గురికి గాయాలు కావడంతోపోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వృద్ధురాలి మేడలోని బంగారు పుస్తెలా తాడు అపహరణ

**సూర్య ధర్మారం**

పెన్షన్ వచ్చిందంటూ నమ్మించి, ఓ వృద్ధురాలి మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెల తాడును అపహరించిన ఘటన శుక్రవారం ధర్మారంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. ధర్మారం మండల కేంద్రానికి చెందిన బుదారపు శంకరమ్మ (70) శుక్రవారం ఉదయం మెయిన్ రోడ్డులో నడుచుకుంటూ కూరగాయలు తేవడానికి వెళ్తుండగా, మల్లికార్జున సెల్ పెయింట్ దగ్గర ఆమెకు ఒక గుర్తు తెలియని వ్యక్తి నేను మే గ్రామ కార్యదర్శిని అని పరిచయం చేసుకున్నాడు.ఆ వ్యక్తి శంకరమ్మతో "మీకు రూ.4000 పెన్షన్ మంజూరైంది, దాని కోసం ఫోటో అప్‌లోడ్ చేయాలి" అని చెప్పి నమ్మించాడు. అనంతరం, "ఫోటోలో మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడు కనిపిస్తే పెన్షన్ రాదు" అని చెప్పడంతో, వృద్ధురాలు శంకరమ్మ నమ్మి ఆ పుస్తెల తాడును తీసి ఆ వ్యక్తి చేతిలో పెట్టింది.అతను బంగారు గొలుసు తీసుకుని వెళ్ళిపోయాడు. బాధితురాలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు.

**కేటీఆర్ యువసేన సోషల్ మీడియా అధ్యక్షులు ఒరుపుల రాములు యాదవ్.**

**సూర్య, ఇల్లంతకుంట.**

బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని మానకొండూరు నియోజకవర్గ కేటీఆర్ యువసేన సోషల్ మీడియా అధ్యక్షులు ఒరుపుల రాములు యాదవ్ ప్రకటనలో పేర్కొన్నారు.బీసీ బిల్లుకు చట్ట బద్ధత కలిపించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలనీ బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ మోసం తేటతెల్లమైందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడ్డగోలు విధానాలతో 42 శాతం హామీ తుంగలో తొక్కారని,బీసీలను మోసం చేశాడని రుజువు అయిందన్నారు.న్యాయస్థానంలో నిలబడని జీఓ ను ప్రవేశపెట్టి మభ్యపెట్టారని విమర్శలు చేశారు. కేంద్రంలో బీజేపీ వెన్నుపోటు పొడిచిందని,అందుకే ఎన్నికల ముంగిట బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ మోసం కోర్టు అడ్డుకట్ట వేసిందని,కాంగ్రెస్ పార్టీ తనపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను ఎదుర్కోలేకనే ఎన్నికల వాయిదా కోసం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని వాడుకుంటుందన్నారు.

## నేడు రాయికల్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా అంతరాయం

**సూర్య,రాయికల్**

33కె.వి రాయికల్ ఫీడర్‌పై నిర్వహణ పనుల కారణంగా శనివారం ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ డి.ఇ.గంగారాం తెలిపారు.ఈ కారణంగా రాయికల్ పట్టణం తో పాటు, మహితాపూర్, కుమ్మరిపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందనీ, విద్యుత్ వినియోగదారులురైతు సోదరులు సహకరించాలని ఆయన కోరారు

## చెక్ బౌన్స్ కేసులో వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్ష

**సూర్య, హుజూరాబాద్.**

ముగ్గురు వ్యక్తుల వద్ద డబ్బులు తీసుకొని తిరిగి ఇవ్వకుండా చెక్కులు ఇచ్చి అవి బౌన్స్ కావడంతో కేసు విచారణ జరిపిన హుజూరాబాద్ ఫస్ట్ అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి పద్మ సాయిశ్రీ చాడ కొండాల్ రెడ్డి అనే వ్యక్తికి శుక్రవారం రెండు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, 5 వేల రూపాయల జరిమానా విధించింది. ప్రభుత్వ సహాయ న్యాయవాది కేతిరి శ్రీనివాస్ రెడ్డి కథనం ప్రకార%శీ%..... సైదాపూర్ మండలం దుద్దేనపల్లి గ్రామానికి చెందిన చాడ కొండాల్ రెడ్డి అనే వ్యక్తి, హుజూరాబాద్ మండలం పెద్ద పాపాయ్యపల్లెకు చెందిన పో రెడ్డి విజేందర్ రెడ్డి వద్ద 8.20లక్షలు, రావుల తిరుపతి రెడ్డి వద్ద 5 లక్షలు , రావుల సమ్మిరెడ్డి 8 లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నాడని,సొమ్ముకు సంబంధించి చెక్కులు జారీ చేశారు.ఆ చెక్కులు చెక్కులు బ్యాంకు అకౌంట్లో డబ్బులు లేక బౌన్స్ అయ్యాయి. దీంతో బాధితులు 2018 లో వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా వాదోపవాదాలు అనంతరం వెంకటరెడ్డి నేరాన్ని న్యాయమూర్తి ధ్రువీకరించారు. ముద్దాయికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 5 వేల చొప్పున జరిమానా విధించారు. ఫిర్యాదుదారులు ఇచ్చిన అప్పు సొమ్ముకు రెట్టింపు చెల్లించాలని, అలాగే కోర్టు ఖర్చులను కూడా భరించాలని ఆదేశించారు.

# పట్టు పీతాంబరానికి పునర్జన్మ

## - శతాబ్దాల నాటి చీరను పునసృష్టిస్తున్న నేత కళాకారుడు హరి ప్రసాద్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

దేవతల వస్త్రాలుగా కళవారి ఆడంబరానికి చిహ్నంగా ఒకనాడు వెలుగు వెలిగిన పట్టు పీతాంబరాలు కాలక్రమేనా అంతరించిపోయాయి. వెండి బంగారం లాంటి విలువైన లోహాల కలయికతో రూపొందే పట్టు వస్త్రాలు ఈ పట్టు పీతాంబరాలు. అలాంటి పట్టు పీతాంబరాలను తన అద్భుత కళా నైపుణ్యంతో చేనేత మగ్గంపై విజయవంతంగా పున సృష్టించి చేనేత రంగానికి కొత్త గౌరవాన్ని తీసుకువచ్చారు రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన చేనేత కళా శిల్పి వెల్ది హరిప్రసాద్. ఎప్పటికప్పుడు తన నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ చేనేత రంగంలో అద్భుతాలు సృష్టిస్తున్న వెల్ది హరిప్రసాద్ జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించిన విషయం తెలిసిందే. అదే కోవలో ఎంతో సృజనాత్మకతతో, ఓపికతో రూపొందే పట్టు పీతాంబరాలను తిరిగి మగ్గంపై నేస్తు ఈనాటి తరానికి ఒకనాటి ఆడంబరాలను పరిచయం చేస్తున్నారు. ఎప్పుడో అంతరించిపోయిన పట్టు పీతాంబరాలను తిరిగి మగ్గం పై నేస్తూ మగువల మనసు దోచుకునే పట్టు వస్త్రాలను వారికి అందిస్తున్నారు.



సంప్రదాయ చేనేత నైపుణ్యానికి నిదర్శనంగా నిలిచే ఈ చీరను మెదక్ జిల్లా రామాయం పేటకు చెందిన స్వప్న ఆర్డర్ మేరకు ఆయన నేయడం జరిగింది.?హరిప్రసాద్ దాదాపు 60 రోజుల పాటు అలుపెరగని శ్రమతో ఈ అపురూపమైన చీరను పూర్తి చేశారు. ఈ పట్టుపితాంబరం చీర మొత్తం 660 గ్రాముల బరువు ఉండగా, దానిలో 362 గ్రాములు స్వచ్ఛమైన వెండిని ఉపయోగించి నేశారు. ?ఈ చీర ప్రత్యేకత ఏమిటంటే, సాధారణ చీరల్లో అంచుల (బార్డర్లు) రన్నింగ్‌లో అల్లిక వస్తుంది. కానీ, ఈ శతాబ్ది నాటి పితాంబరం నమూనాలో, బార్డర్, బుటా (చిన్న డిజైన్లు) మరియు మీనా వర్క్ అన్నీ కూడా చేతితోనే వేయడం జరిగింది. ఈ ప్రత్యేకమైన, అత్యంత శ్రమతో కూడిన పద్ధతిని ఉపయోగించి, కళాత్మక విలువలను ఏమాత్రం తగ్గకుండా హరిప్రసాద్ దానిని పునర్సృష్టించారు. ?అత్యంత ప్రతిభ, నిబద్ధతతో నేసిన ఈ చారిత్రక చీరను శుక్రవారం రామాయంపేట కు చెందిన స్వప్న కు అందించారు. హరి ప్రసాద్ చేతిలో రూపుదిద్దుకున్న ఈ పట్టు పీతాంబరాలు సిరిసిల్ల చేనేత కళాకారుల ప్రతిభకు మరో మణిహా రంగా నిలిచి, తెలంగాణ చేనేత ఖ్యాతిని మరింత పెంచుతాయనడంలో అతిశయోక్తి లేదు.

# బీసీల అభ్యున్నతికి రెడ్డిల అడ్డంకి

## - బీసీ సంక్షేమ నేత బత్తుల మహేందర్ యాదవ్




**సూర్య, వేములవాడ**

బీసీల విద్య, ఉద్యోగ, స్థానిక ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు అడ్డుకున్నది రెడ్లేనని, బీసీల అభ్యున్నతికి అడ్డంకి అడ్డంకిగా కొంత మంది రెడ్డిలు మరారని రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై రెడ్డీలు కుట్ర చేశారని, అందుకే రెడ్లకు బీసీల ఓట్లు ఆడిగేహక్కు లేదని అన్నారు. తెలంగాణ హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల బిల్లు జీవో ఎంఎస్ నెంబర్. 9 పై స్టే ఇచ్చేంతవరకు రెడ్డి సంఘం నాయకులు బీసీలకు వ్యతిరేకంగా కోర్ట్ కేసులు వేశారని తెలిపారు. హైకోర్టులో కేసుల వేసిన రెడ్డి నాయకులకు డబ్బులు పంపింది, ఈ కేసుల వెనుక ఉన్నది రెడ్డి రాజకీయ నాయకులులే అన్నారు. ఆ నాయకులే బీసీలకు వ్యతిరేకంగా కేసులు హైకోర్టులో కేసులు వెయ్యమని డబ్బు సంచులు పంపారన్నారనేది జగమెరిగిన సత్యం అన్నారు. అందుకే రెడ్డి కులం ఎమ్మెల్యేలు, ఎంపీలు కనీసం బీసీల తరపున సానుభూతిని ప్రకటించలేదన్నారు. అందుకే ఇకనుంచి ఎన్నికలలో పోటీచేసే రెడ్డి రాజకీయ నాయకులు బీసీలను ఓట్లు అడిగే హక్కు లేదని హెచ్చరించారు. బీసీలంతా కలిసి రెడ్డిలకు రాజకీయ సమాధి కట్టే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. అగ్ర కులాల్లో ఉన్న బ్రామ్మనులు, వైష్యులు, వెలమలు, కమ్మలు, ఇతర అగ్ర కులాలు బీసీలపై వెయ్యని కేసులు రెడ్లే ఎందుకు వేశారనే ప్రశ్న బీసీలలో ఉత్పన్నమవుతుందని, రెడ్డి కులం చేసే కుట్రలను బీసీలు క్షేత్ర స్థాయిలో తిప్పికొట్టాలని, అందుకు వారికి బీసీలు ఓట్లు వెయ్యవద్దని పిలుపునిచ్చారు. బీజేపీ నాయకులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ స్టేట్ చీఫ్ రామచందర్ రావు లాంటి వాళ్ళు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కి 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించమని ఒక్క సారి కూడా కలిసిఅడగలేదని, బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రంలో ఇంత పెద్ద బీసీ ఉద్యమం నడుస్తుంటే, బీసీలంతా స్వచ్చందగా పాల్గొం టుంటే స్పందించలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ, కొంతమంది రెడ్డి నాయకులు సైతం బీసీలకు వ్యతిరేకంగా తెరచాటుగా పని చేసారని, ప్రభుత్వ అడ్వాకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించడంలో దృతరాష్ట కౌగిలిలోకి బీసీలను తీసుకున్నట్టుగా అనిపించిందని, ఆయన వాదనలు సంతృప్తి కరంగలేవు అని, తెలంగాణ గవర్నర్ జిస్టు దేవ్ వర్మ బీజేపీ నాయకుల కుట్రలు పలించాయని,బీసీలకు ద్రోహం చేసిన పార్టీలను బొంద పెడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్, జిల్లా కార్యదర్శి నూనె మల్లేశం, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మొగిలి కరుణాకర్, అర్బన్ మండల అధ్యక్షులు పార్వతి మహేశ్, బీసీ నాయకులు వాసం, మల్లేశం యాదవ్, ముర్గం అంజయ్య, నక్క కొమురయ్య, శీలం శ్రీనివాస్, తదితరులు బిసి నాయకులు పాల్గొన్నారు.

# స.హ. చట్టం దరఖాస్తుదారులకు సరైన సమాచారం త్వరగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి

## - అక్కపెల్లి రవీందర్ జిల్లా అధ్యక్షులు ఆర్టీఐ

**సూర్య కొడిమ్యాల**

12 అక్టోబర్ 2005 నుండి సమాచార హక్కు చట్టం అమలులోకి రాగ. నేటికీ 20 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా దరఖాస్తుదారులకు సరైన సమయంలో సరైన సమాచారం ఇచ్చి స.హ.చట్టాన్ని పరిరక్షించాలని కొడిమ్యాల మండల తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసిల్దార్ కిరణ్ కుమార్ కి అక్కపెల్లి రవీందర్ ఆర్టిఐ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు వినతి పత్రం సమర్పించారు .సమాచార హక్కు చట్టం సామాన్యులకు ఒక వజ్రాయుధంగా ఉంటుందని పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు.. వాటికి నిధుల విడుదల వాటి వ్యయాలు మొదలగు విషయాలలో పారదర్శకత ఉండటానికి ఇది తోడ్పడుతుందని తెలియజేశారు. అయితే కొందరు అధికారులు దరఖాస్తుదారులకు దరఖాస్తు చేసిన నెల లోపల తగిన సమాచారం ఇవ్వకుండా కొన్ని విషయాలలో నెలల తరబడి, సంవత్సరాల తరబడి దాటవేస్తున్నారని, కాలయాపన చేస్తున్నారని, చివరికి కమిషనర్ నోటీసులు ఇచ్చినప్పటికీ కూడా సమాచార ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రయోజనం ఉండడం లేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. అంతేకాకుండా తెలుపు రేషన్ కార్డు దారులకు



సమాచార హక్కు చట్టం కింద ఉచితంగా సమాచారం ఇవ్వాలని కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ కూడా రుసుములు చెల్లించాలని కోరుతున్నారన్నారు. కావున ప్రభుత్వ అధికారులు దరఖాస్తుదారులకు కోరిన సమాచారం ఇవ్వాలని వారిని ఇబ్బందులు కలగకుండా చూడాలని సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిన సందర్భంగా వినతి పత్రంలో అక్కపెల్లి రవీందర్ పేర్కొన్నారు.

# ఘనంగా సంకష్టహర చతుర్థి పూజలు

**సూర్య కరీంనగర్**

సంకష్టహార చతుర్థి సందర్భంగా శుక్రవారం కరీంనగర్ నగునూర్‌లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలోని లక్ష్మీగణపతికి ఘన పూజలు జరిగాయి. ఆలయ పూజారులు స్వామి వారలకు విశేష అభిషేకం, ఫలపంచామృతాబి షేకం, విశేష హారతి పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# బీసీలను మోసం చేసిన రేవంత్ రెడ్డి

## - చట్టంతో చెలగాటం బీసీలకు తీరని మోసం

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్

**సూర్య పెగడపెల్లి**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని బీసీల ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం శుక్రవారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు . చట్టంతో చెలగాట మాడి బీసీలకు తీరని మోసం చేసి, బిసీల ద్రోహిగా రేవంత్ రెడ్డి మిగిలిపోయారని, జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడంతో బిజెపి కుట్ర దాగి ఉందని ఆరోపించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ముఖ్యమంత్రికి బీసీలపై ప్రేమ లేదని అందుకే 56% ఉన్న బీసీలకు రెండు మంత్రి పదవులు మాత్రమే ఇచ్చారని అన్నారు. కానీ ఎన్నికల్లో గెలిస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని బిజెపి ప్రకటించిన విషయం సీఎం గుర్తుంచుకోవాలని అన్నారు. జీవో నెంబర్ 9 ఉత్తర్వులు వచ్చిన రోజే తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకొని తెలంగాణ బీసీలను ఆశల పల్లకిలో ఊరేగించి ఇప్పుడు ఊసురు మనిపించారని ఎద్దేవా చేశారు. బీసీలకు పరిపాలన చేతకాదని వారికి నాయకత్వ లక్షణాలు లేవని, పాలించడానికి రెడ్లు లేదా వెలమలు మాత్రమే అర్హులని వందల ఏళ్లుగా రెడ్ల ఏలుబడిలోనే బీసీలు ఉన్నారని గతంలో బీసీలను అవమాన పరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు 42 శాతం అంటూ మరోసారి మోసం చేసి అవమానించారని అన్నారు. జీఓ నెంబర్ 9 పై హైకోర్టు స్టే ఇవ్వడంతో కాంగ్రెస్ మంత్రులు నాయకులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా ఆమోదం పొందాకనే ఎన్నికలు అని మరి కొందరు పార్టీ పరంగా 42% ఇస్తామని మరికొందరు నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు తెలంగాణ ప్రజలను అయోమయంలో పడవేశాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు గ్యారంటీల అమలు విషయంలో విఫలం అయినందున ఎన్నికలకు వెళితే ఓటమి చెందుతామనే భయంతో కొర్రీలు పెడుతున్నారని అన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే జీవో నెంబర్ 9 పైన హైకోర్టుకు వెళ్ళింది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు అని దీనికి బిజెపిని నిందించడం సూర్యుడు పై ఉమ్ము వేయడం లాంటిదేనని అన్నారు..

# ఘనంగా ఎర్రోళ్ల ప్రశాంత్ జన్మదిన వేడుకలు

**సూర్య రామడుగు**



కరీంనగర్ పట్టణంరేకుర్తి 18వ డివిజన్ బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎర్రోళ్ల ప్రశాంత్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శాలువా కప్పి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కారం రవిప్రసాద్ శ్రీనివాస్ శివ సర్వ శ్రీనివాస్ నాగుల వెంకటేష్ పాల్గొన్నారు

# హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన ప్రణవ్

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న నూతన హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులను శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు సందర్శించి పరిశీలించారు.20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం అవుతున్న హెల్త్ సబ్ సెంటర్ పనుల పురోగతిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యరంగ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని, మరిన్ని నిధులు కేటాయించి హుజురాబాద్ లోని హాస్పిటల్స్ ను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకూడదు

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కట్లకుంట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులతో శుక్రవారం రోజు మేడిపల్లి పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, గంజాయి వంటి మత్తుపదార్థాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యపై శ్రద్ధ వహించాలని, డ్రగ్స్ , గంజాయి వంటి మత్తు చెడు అలవాట్లకు బానిస కాకూడదని అన్నారు. విద్యార్థులు విలువైన నిండు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ హనుమాన్ సాగర్, ఉపాధ్యాయ బృందం పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటు చోరిపై విస్తృతంగా ప్రచారం చేయండి

**- వి. ప్రణవ్**

**- వీణవంకలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రణవ్**

**సూర్య, వీణవంక**

ప్రజాస్వామ్య వ్యవస్థకి మూల కారణమైన ఓటు హక్కును బిజెపి ప్రభుత్వం హరిస్తుందని, దీనిపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పోటీ చేస్తున్నారని, ఆ పోరాటానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ముందు వరసలో ఉంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ వీణవంకలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం పట్ల సంతోషంగా ఉందని, ప్రజలకు మరింత సేవ చేసేందుకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యాలయం ఉపయోగించుకోవాలని సూచించారు. దేశంలో బిజెపి పార్టీ ఏ విధంగా ఓటు చోరీ చేస్తుందో రాహుల్ గాంధీ వివరించి చెప్పారని, దీనిపై ఎన్నికల సంఘం స్పష్టమైన ఆధారాలు ఇవ్వాలని



కోరారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దాంట్లో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గంలో వీణవంకలో మొదలు పెట్టామని అన్నారు. ఈ మేరకు డిక్లరేషన్ ఫాం పై ప్రణవ్ సంతకం చేసి డిసిసి కార్యాలయానికి పంపారని, అదే విధంగా బూత్ స్థాయి నుండి గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేసి పంపాలని, దీన్ని ఐదు రోజుల్లో పూర్తి చేయాలని కోరారు. ప్రజల్లో ఓటు చోరిపై విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.

**- బిసిల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్**

బిసి రిజర్వేషన్ల పై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందని, దాని కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ఇచ్చామని, బిసి లకు 42 శాతం ఇచ్చే వరకు కృషి చేస్తామని ప్రణవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ బిసిల కోసం కొట్లాడుతుంటే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు లోపాయికార ఒప్పందంతో ప్రజలను మభ్యపెడుతున్నారని వ్యక్తం ఆగ్రహం చేశారు. ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకే ఎన్నికలకు వెళ్తామని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ తెలిపారని, ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి అని అన్నారు.

**- కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు**

వీణవంక మండల పరిధిలోని మల్లన్నపల్లి, ఘన్ముకుల గ్రామాల నుండి పెద్ద ఎత్తున బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ప్రణవ్ ఆహ్వానించారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుంది అని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి, గంగాడి రాజిరెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, సాహెబ్ హుస్సేన్, కొమ్మిడి రాకేష్ రెడ్డి, సతీష్ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఐలయ్య యాదవ్, డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, సునీల్, సతీష్, రషీద్, ధర్మకర్త మధుకర్ రెడ్డి, నాయకులు ఎల్లారెడ్డి, కొండల్ రెడ్డి, శీలం సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, గట్టయ్య, హరీష్ రెడ్డి, జైపాల్ రెడ్డి, పైడి కుమార్, కొమురయ్య రెడ్డి పాల్గొన్నారు.






# సైన్సును కళకు జోడిస్తే మరింత మెరుగైన ఫలితాలు

**- జిల్లా విద్యాధికారి మొండయ్య**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సైన్సుకు కళను జోడిస్తే విద్యార్థులు మరింత ప్రభావవంతంగా నేర్చుకొని మెరుగైన ఫలితాలు సాధిస్తారని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరాం మొండయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కళాభారతిలో పాఠశాల విద్యాశాఖ కరీంనగర్ జిల్లా స్థాయి 'సైన్స్ డ్రామా ఫెస్టివల్'- ను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానశాస్త్రాన్ని కళ, సాంస్కృతిక అంశాలతో మేళవించినప్పుడు బోధనాభ్యసన ప్రక్రియల్ని సులభతరం చేయవచ్చన్నారు. బోధనను నాటకీకరణ చేయడం వల్ల ఉపాధ్యాయులు పిల్లల్లో వైజ్ఞానిక



దృక్పథాన్ని పెంచవచ్చని వివరించారు. జిల్లా సైన్సు అధికారి చాడ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రీయ విద్యా పరిశోధన సంస్థ తెలంగాణ ఆదేశాల మేరకు మానవ పురోగతికి సైన్స్ అండ్ టెక్నాలజీ అనే అంశం పైన విద్యార్థులకు ఈ డ్రామా ఫెస్టివల్ ను నిర్వహించినట్లు తెలియజేశారు. ఇందులో మొదటి స్థానం పొందిన ప్రదర్శన రాష్ట్రస్థాయికి పంపించ బడుతుందన్నారు. 34 పాఠశాల నుండి వచ్చినది విద్యార్థులు ఈ డ్రామా ఫెస్టివల్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గాజుల రవీందర్, నంది శ్రీనివాస్ కె.ఎస్.అనంతాచార్య, వి.ఆంజనేయులు, కొత్తకొండ సత్యనారాయణ, స్తంభంకాడి గంగాధర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలుగా మొదటి బహుమతి:ఆల్ఫోర్స్ హై స్కూల్ ,భగత్ నగర్ ద్వితీయ బహుమతి:కేజీబీవి, తిమ్మాపూర్, తృతీయ బహుమతి:మానేరు సెంట్రల్ స్కూల్ నిలిచారు. ఇందులో మొదటి బహుమతి పొందిన పాఠశాల రాష్ట్ర స్థాయికి వెళ్తుందని సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి తెలిపారు.

## కోనరావుపేట ప్రీమియర్ లీగ్ ఘనంగా ముగింపు

**సూర్య, కోనరావుపేట**



కే.ఎం.సి.ఏ ఆధ్వర్యంలో గత 15 రోజులుగా కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో నిర్వహించిన కోనరావుపేట క్రికెట్ ప్రీమియర్ లీగ్ (KCPL) ముగిసింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి యువ క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. తుది పోరులో ఆరెంజ్ వారియర్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలవగా, సుప్రీమ్ స్పార్టన్స్ రన్నరప్‌గా నిలిచింది. విజేత జట్లకు బహుమతులు, ట్రోఫీలు అందజేయడం జరిగింది. క్రీడాకారుల కృషిని, క్రీడాస్ఫూర్తిని ప్రశంసించిన అతిథులు, క్రీడలు యువతలో జట్టు భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెఎంగ్రూప్ ప్రాపర్టీయస్ సీఈఓ సింగం ప్రసాద్, మాజీ సర్పంచ్ కేంద గంగాధర్, బీజేపీ మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ, మండల ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్, మాజీ సర్పంచ్ మంతెన సంతోష్, మెరుగు లక్ష్మణం,డల ప్రజా ప్రతినిధులు, సీనియర్-జూనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న లడ్డూ ఆరోపణలపై మంత్రి కొండా సురేఖ ఆరా

**సూర్య, వేములవాడ**



వేములవాడ లడ్డూ ఘటనపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆరా తీశారు. ఘటనకు సంబంధించిన సమగ్ర విషయాలు అందజేయాలని ఆలయ అధికారులకు ఆదేశించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఆలయ ఈఓ రమాదేవి తెలిపారు. లడ్డూపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులకు లేఖ రాసినట్లు స్పష్టీ కరించారు. ఎక్కడా ఎటువంటి లోపం జరగలేదని వెల్లడి అయినా, భక్తుల మనోభావాలను గౌరవించే ప్రక్రియలో భాగంగా కీలక చర్యలు తీసుకుంటు న్నట్లు ఈవో మంత్రికి తెలిపారు. దీనిపై ఎటువంటి తప్పిదాలు జరగొద్దని, జాగ్రత్తగా ఉండాలని మంత్రి కొండా సురేఖ కీలక సూచనలు చేశారు. ఆలయ ప్రతిష్టకు సంబంధించిన వ్యవహారాల్లో తప్పుడు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య, హుజురాబాద్**

ఈ నెల 11వ తేదీ శనివారం హుజురాబాద్ పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని హుజురాబాద్ ట్రాన్స్ కో టౌన్ ఏఈ ఎం. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... శనివారం సబ్ స్టేషన్ మరమ్మత్తుల నిమిత్తము హుజురాబాద్ పట్టణం మొత్తం మధ్యాహ్నం 3 గంటల నుండి 4.30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని, ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**- ఎస్ఐ శేఖర్ రెడ్డి**

**సూర్య, శంకరపట్నం**



గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎస్ఐ శేఖర్ రెడ్డి కొనియాడారు. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు శుక్రవారం డిక్షనరీలు పంపిణీ చేసింది. 8, 9, 10వ తరగతుల్లో చదువుతున్న 36 మంది విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీలను ట్రస్టు నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేశవపట్నం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి ట్రస్టు సేవలను అభినందించారు. ఈ సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తాయని, విద్యార్థుల శ్రేయస్సు కోసం జగదీశ్వర్ చేస్తున్న కృషి అమూల్యమని కొనియాడారు.

## పందుల బెడదతో పంటలు కాపాడాలంటూ ఎంపీడీవో కార్యాలయం ముందు రైతుల నిరసన

**సూర్య, గంగాధర**



గంగాధర మండలంలోని గ్రామాల రైతులు పంటలను పందుల బెడద నుండి కాపాడాలని మండల పరిషత్ కార్యాలయం ముందు రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేతికొచ్చిన పంటను పందులు నేల పాలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చి పందుల బెడదా నుండి కాపాడాలన్నారు. లేని పక్షంలో ధర్నా నిర్వహిస్తామని అధికారులతో తేల్చి చెప్పారు.

## తెలంగాణ బిసి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

**- తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు కొప్పుల వెంకటేష్**

**సూర్య, గంగాధర**



తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన రేవంత్ సర్కార్ బీసీలకు రిజర్వేషన్ కల్పించకుండా మభ్యపెడుతూ స్థానిక ఎన్నికల్లో ప్రజలను మోసం చేసిందని తెలంగాణ రాష్ట్ర రాజ్యాధికార పార్టీ నాయకులు కొప్పుల వెంకటేష్ అన్నారు. రాష్ట్రంలో బంద్ కు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు గంగాధర మండలం మధురానగర్ ఎక్స్ రోడ్డు లో ఈ రోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జి వో 9 ప్రకారం 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి బీసీ ప్రజలను మోసం చేస్తుందని ఈ జీవ ప్రకారమా అసలు 42శాతం రిజర్వేషన్ అమలే కాదని బీసీ ప్రజలు తెలిసి కూడా ఎన్నిక కల నోటిఫికేషన్‌ఈఇవ్వారని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు ముక్కెర గంగరాజు,పలుమారు సతీష్, కొంకటి శ్రీధర్ పాల్గొన్నారు.

## రాజా సింగ్ పై చర్యలు తీసుకోవాలి

**- ముస్లిం మైనారిటీలు**

**సూర్య, మెట్‌పల్లి**



గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ పై చర్యలు తీసుకోవాలని పట్టణ ముస్లిం మైనారిటీలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. దసరా పండుగ సందర్భంగా రాజా సింగ్ మహమ్మద్ ప్రవక్త, ముస్లిం లపై అనుచిత వ్యాఖ్యలు చేశారని. ఆయన చేసిన వ్యాఖ్యలు మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని. రాజా సింగ్ పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని. ఫిర్యాదులో పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.

# బీసీలను మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం

## - చిగురుమామిడిలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ నాయకులు

**సూర్య చిగురుమామిడి.**

చిగురుమామిడి మండలంలోని బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు. అసెంబ్లీ తీర్మానం చేసి పంపిన బిల్లులను కేంద్రం 9వ షెడ్యూల్‌లో చేర్చకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో-9 చెల్లదని సీఎం రేవంత్ రెడ్డికి తెలిసిన ప్పటికీ 42శాతం రిజర్వేషన్ల జీవోకు చట్టబద్ధత ఉండదని తెలిసి బీసీలను మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు హనుమాన్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం



అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. 6గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా, బీసీ రిజర్వేషన్లను అడ్డం పెట్టుకుని పబ్బం గడుపుకుంటుదాన్నారు. రాష్ట్రంలోని బీసీలను గారడి మాటలతో నమ్మించి మోసం చేశారని అందుకు రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, మాజీ మండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, పెద్దపల్లి అరుణ్, పెనుకుల తిరుపతి, మాజీఎంపీ టీసీ మెడబోయిన తిరుపతి, మాజీసర్పంచ్ సన్నిల్ల వెంకటేష్, చింతపుల ఆంజనేయులు, పిల్లి వేణు, ఎంద్రా యాదయ్య, కర్నాల శ్రీనివాస్, పోతరేణి ఆగయ్య, కనగండ్ల రాజ కొమురయ్య, కాశబోయిన నరసయ్య, రెడ్డి మల్లేశం, వెంకన్న, దురిశెట్టి రమేష్, బండారిపల్లి చంద్రయ్య గౌడ్, పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడాన్ని వ్యతిరేకించడం దారుణం

## - తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘ కార్యదర్శి శికారి గోపికృష్ణ

**సూర్య కోరుట్ల టౌన్.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, గవర్నర్‌కు బిల్లు పంపి జీవో నెంబర్ 9 జారీ చేసింది. ఈ నిర్ణయం బీసీ సమాజానికి న్యాయం చేస్తుందని అన్ని వర్గాలూ ప్రశంసిస్తున్న వేళ, రెడ్డి జాగృతి సంఘం కోర్టును ఆశ్రయించడం తీవ్ర ఆగ్రహానికి గురి చేసిందని తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘ కార్యదర్శి శికారి గోపికృష్ణ అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్లలో మాట్లాడుతూ ఇది యావత్ బీసీ సమాజాన్ని అవమానించినట్లే భావించాలని ఆయన అన్నారు. ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడు ఏ బీసీ నాయకుడైనా, ఏ సంఘమైనా కోర్టుకు వెళ్లలేదు. 8% లేని వర్గాలకు 10% రిజర్వేషన్ ఇచ్చినా బీసీలు నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు 52% పైగా ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వగా, కక్షతో రెడ్డి జాగృతి కోర్టుకు వెళ్లడం దుర్మార్గమని విమర్శించారు. బీసీ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధమవుతున్నాయని తెలిపారు. మండల కమిషన్ రిజర్వేషన్ల కోసం గతంలో ఏకతాటిపైకి వచ్చినట్లే, ఇప్పుడు కూడా అన్ని బీసీలు ఒకటై రిజర్వేషన్ హక్కుల కోసం మళ్లీ బరిలోకి దిగాలని 52% ఉన్న బీసీలు ఐక్యమైతే 10% లేని అగ్రవర్ణాలు ఇకముందు ఏ ఎన్నికల్లోనూ గెలవలేరని అన్నారు. బీసీల ఓట్లతో గెలిచిన అగ్రవర్ణ నాయకులు ఇప్పుడు బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని దీనిని యావత్ బీసీ సమాజం గమనించాలని బీసీ సంఘాల ప్రతినిధులు హెచ్చరించారు. అయన వెంట బీసీ సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపి ఈటలకు వీణవంకలో మహిళల ఆత్మీయ స్వాగతం

## - "మళ్లీ మీరే రావాలి" అంటూ నినాదాలు....

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో పలు కార్యక్రమాలకు వెళ్తున్న క్రమంలో వీణవంక బస్టాండ్ కూడలి వద్ద మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ ను పలువురు మహిళలు ఆప్యాయంగా పలకరించి ఆలింగణం చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. మళ్లీ హుజురాబాద్ కు నువ్వే రావాలంటూ నినాదాలు చేశారు. రాబోయే ఎమ్మెల్యే ఎలక్షన్ లో హుజురాబాద్ ఎమ్మెల్యేగా పోటీ చేయాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. సానుకూలంగా స్పందించిన ఈటల రాజేందర్ మళ్లీ వస్తా.... మీ ఆశీర్వాదం తీసుకుంటా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి దాసరపు ప్రభాకర్, మోటం వెంకటేష్, రాయిశెట్టి కుమార్, అమృత ప్రభాకర్, రాజు, ఐలవేణి కుమార్, మోటం చిన్న వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అడ్రియాల మేనేజర్,సేఫ్టీ ఆఫీసర్ ను సన్మానించిన ఏఐటీయూసీ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ప్రమో షన్ పొందిన మేనేజర్ ను, సేఫ్టీ ఆఫీసర్. కటకం కమలాకర్ ను ఏఎల్పి పిట్ సెక్రెటరీ ఇప్ప. గంగాధర్ ఆధ్వర్యంలోఏఐటీయూసీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై.వి రావు. సెంట్రల్ సెక్రెటరీ జూపాక రామచందర్, బ్రాంచ్ సెక్రెటరీ మందల.రామచంద్రారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి, జీఎం కమిటీ మెంబర్ రాఘవా,ట్రేడ్స్ మేన్ ఇంచార్జ సంతోష్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ భూపాల్ రెడ్డి,డివిజన్ నాయకులు కిరణ్, రంజిత్, షిఫ్ట్ ఇంచార్జిలు శ్రీనివాస్ రెడ్డి, హమీద్ అలి,రాజేంద్ర చారి, మహేష్,శేఖర్,సేఫ్టీ కమిటీ సభ్యులు. మైన్స్ కమిటీ సభ్యులు. రెసిడెన్షియల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో అధికారుల తనిఖీలు

**సూర్య - మానకొండూర్**



మండలంలోని దేవంపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వి.వి.వరలక్ష్మి, మండల పంచాయతీ అధికారి సతీష్ రావు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ మండల అధికారుల బృందం గురుకుల విద్యాలయంలో తనిఖీలు చేశారు. గురుకుల విద్యాలయంలో నెలకొన్న సమస్యలపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గత రెండు రోజుల క్రితం గురుకుల విద్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేసిన విషయం తెలిసిందే గురుకుల విద్యాలయం ఇంచార్జి ప్రిన్సిపాల్ వైఖరిపై పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ విద్యార్థుల మరుగుదొడ్లు శుద్ధిచేయడం లేదని,స్నానాలకు నీరు లేదని,తాగునీటి సమస్య ఉందని, ఇంచార్జి ప్రిన్సిపాల్ పట్టించుకోవడం లేదని,ప్రిన్సిపాల్ ను వెంటనే బదిలీ చేసి రెగ్యులర్ ప్రిన్సిపాల్ ను ఇవ్వాలని,పత్రికల్లో కథనాలు రావడంతో స్పందించిన అధికారులు గురుకుల పాఠశాలను సందర్శించి తనిఖీలు చేశారు. హాస్టల్ లో మరుగుదొడ్లు,స్నానపు గదులు,వంటగదిని పరిశీలించారు. విద్యార్థులు ఎదురుకొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీ చేసిన నివేదికను జిల్లా అధికారులకు అందజేయనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

# ఘనంగా పి ఎస్ ఆర్ ముందస్తు జన్మదిన వేడుకలు

**సూర్య ఎండపల్లి**



రాష్ట్ర నాయకులు ,పొనుగోటి శ్రీనివాస రావు (బాపు) జన్మదిన వేడుకలు ముందస్తుగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంబరాలు అంబరాన్ని తాకాయి,ఈనెల 13 న ఆయన పుట్టినరోజు అయిన ప్పటికీ ,సుడిగాలి పర్యటనలో భాగంగా ఉమ్మడి వెల్గటూర్ మండలానికి విచ్చేసిన పొనుగోటి శ్రీనివాసరావు కు ముందస్తుగా రాజారాంపల్లి లో, మహిళలు అభిమానుల మధ్య, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు,వారికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరికీ కేకు పంచి పెట్టారు.

# ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన కుటుంబాలకు రూ. 10లక్షల పరిహారం..

## - కోరుట్ల విద్యుత్ శాఖ ఏడీఇ బొప్పరాతి రఘుపతి

**సూర్య కోరుట్ల టౌన్.**



అనుకోకుండా జరిగిన విద్యుత్ షాక్ తగిలి మరణించిన వారి కుటుంబ సభ్యులకు విద్యుత్ శాఖ నుండి రూ. 10 లక్షల పరిహారం అందించామని కోరుట్ల విద్యుత్ శాఖ ఏడీఇ బొప్పరాతి రఘుపతి తెలిపారు. విద్యుత్ ప్రమాదానికి గురై మరణించిన వారి కుటుంబ సభ్యులకు చెరో రూ. 5 లక్షలు చొప్పున మొత్తం రూ.10 లక్షల పరిహారాన్ని కోరుట్ల విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏడీఇ బొప్పరాతి రఘుపతి శుక్రవారం అందించారు. కోరుట్ల పట్టణం హాజీపూర్ కి చెందిన షేక్ షఫీక్ రోజువారి గృహ నిర్మాణ కూలీగా పని చేస్తున్న క్రమంలో గుంతలో నీరు తీయడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో మోటార్ వైర్ ఫెయిల్యూర్ వల్ల విద్యుత్ షాక్ తగిలి మృతి చెందగా కోరుట్ల మండలంలోని మోహనరావుపేట గ్రామానికి చెందిన గుండవేణి రాజేందర్ శుభాకార్యం కోసం మేడిపల్లి మండలం గోవిందారం గ్రామంలో ఇంటికి సున్నం వేస్తుండగా విద్యుత్ వైర్ ఇన్సులేషన్ ఫెయిల్యూర్ వల్ల ప్రమాదం జరిగిందని కోరుట్ల ఏడీఇ బొప్పరాతి రఘుపతి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ ఏఇ శ్యామ్, మన్నెగూడెం ఏఇ అశోక్, సబ్ ఇంజనీర్ లు దామోదర్, జ్యోతి, సిబ్బంది రాజావీరు, దేవరాజు, శ్రీనివాస్ కోరుట్ల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ షఫీ పాల్గొన్నారు.

# కాసేపు సరదాగా...చాయ్ తాగుతూ...

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో శుక్రవారం పలు కార్యక్రమాలకు విచ్చేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అక్కడే ఉన్న హోటల్లో 'టీ' తాగుతూ సరదాగా కొద్దిసేపు గడిపారు. కార్యకర్తలతో కాలక్షేపం చేశారు.

# వీణవంక ఎస్ఐ జన్మదినం సందర్భంగా అన్నదానం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో గత 34 శుక్రవారాలుగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుంది. ఈ శుక్రవారం వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి, గోనెల హర్షిత్ జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పెద్దమ్మ తల్లి దేవాలయంలో 34 వ శుక్రవారం సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, అమ్మ ఫౌండేషన్ సంయుక్త కార్యదర్శి బండారి సందీప్, అమ్మ ఫౌండేషన్ సభ్యులు కర్రె సాయిలు (హోం గార్డు), కాంతాల సంపత్ రెడ్డి, గోనెల మొండయ్య, నిమ్మల రాయన ర్సు, రాయణవేణి అనిల్, గోనెల చందు, గోనెల అఖిల్, రాయణవేణి చిన్న అనిల్, గోనెల బిట్టు, గోనెల అరవింద్, పూదరి రాజేష్, బంధువులు, భక్తులు పాల్గొన్నారు.

# ఒక్క రోజు తేడాతో భార్యాభర్తల మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**





రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఒక్కరోజు తేడాతో భార్యాభర్తలు మృతి చెందిన సంఘటన గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామ మాజీ గౌడ సంఘం అధ్యక్షులు, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి ముక్కర లస్మయ్య (80) బుధవారం మృతి చెందాడు. ఆయన భార్య ముక్కెర సుశీల్లమ్మ(75) శుక్రవారం మృతి చెందింది. వీరికి ముక్కెర.శంకర్, ముక్కెర చిన్న ఇద్దరు కుమారులు. వీరి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్, బీఆర్ఎస్ అధ్యక్షుడు భాద్రపు ప్రశాంత్,సందవేనా కుమార్,ముక్కెర.పబ్బా మొగిలి,జంగేటి కుమార్,దాసరి మల్లి,జంగేటి సత్తయ్య

# బీసీలను దగా చేసిన మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వం

**-కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా**

**సూర్య, సెంటినరీ కాలనీ**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పిస్తామంటూ ప్రగల్బాల్ పలికిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దగా చేసిందని, ఇలాంటి మోసపూరిత కాంగ్రెస్ పార్టీని బీసీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ తీవ్రంగా ఆరోపించారు. పెద్దపల్లి - మంథని ప్రధాన రహదారిపై కమాన్ పూర్ క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా - రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లని 9 జీవో ను జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు మోసపూరిత హామీలను ఇచ్చి



నట్టేట ముంచిందన్నారు. బీసీ లకు 42% రిజర్వేషన్ పై కోర్టు "స్టే " ఇవ్వడం నూటికి నూరు వాళ్ళు ఇది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమన్నారు. ఇందుకు పూర్తి బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు. ఆచరణ సాధ్యం కానీ హామీలను ఎన్నికలకు ముందు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారం చేజిక్కాకా దాటవేత ధోరణితో వివరిస్తుందని ఆరోపించారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఏ ఎన్నికలు జరిగినా కర్రు కాల్చి వాత పెడతారని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గ అధ్యక్షులు తోట రాజకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, బీసీ నాయకులు రాచకొండ రవి, ఆకుల గట్టయ్య, కొండ వెంకటేష్, పల్లె నారాయణ, పోలు దాసరి సాయికుమార్, జాబు సతీష్, చిందం తిరుపతి, పెండ్రి నారాయణ, ఇజ్జగిరి సాకేత్,బొల్లపెల్లి శంకర్ గౌడ్, గసిగంటి అజయ్,ఎలాబోయిన రామ్మూర్తి, చొప్పరి శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు

# యువతిని బెదిరింపులకు గురిచేసిన వ్యక్తి అరెస్ట్

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండలం లో ఒక యువతిని అనంతపల్లి గ్రామానికి చెందిన సలేంద్ర వేణు తండ్రి గంగయ్య( 31) తన స్నేహితుడు అదే గ్రామానికి చెందిన పోలే ప్రశాంత్ తండ్రి రాజమల్లయ్య (29)వద్ద నుండి ఆ యువతి యొక్క వ్యక్తిగత ఫోటోలు తీసుకొని వాటి ద్వారా ఆ యువతికి ఇంస్టాగ్రామ్ లో ఒక ఫేక్ ఐడి క్రియేట్ చేసి నిందితుడు మెసేజ్లు చేస్తూ 5,00,000/ రూపాయలు డిమాండ్ చేస్తూ ఇవ్వకపోతే ఆ యువతి యొక్క వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తాను అని బెదిరిస్తున్నాడు అని, యువతి షి టీమ్, ను చందుర్తి పోలీస్ వారిని సంప్రదించగా అతనిని సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చాకచక్యంగా ఈరోజు మధ్యాహ్నం పట్టుకుని రిమాండ్ కు తరలించినట్లు సి ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ విషయమై యువత తమ వ్యక్తిగత ఫోటోలు ఎవరికి ఇవ్వవద్దు అంటూ సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఆయన హెచ్చరించారుఈ కార్యక్రమం లో ఎస్సై జె.రమేష్ చందుర్తి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మున్నూరు కాపులు బలమైన శక్తిగా ఎదగాలి

**- రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమీర్ శెట్టి రామస్వామి, జడల సురేందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



మున్నూరు కాపులు బలమైన శక్తిగా ఎదగాలని సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమీర్ శెట్టి రామస్వామి, జిల్లా నాయకులు జడల సురేందర్ లు పిలుపునిచ్చారు. రామగిరి మండల కేంద్రంలోని సాయిరాం గార్డెన్ లో శుక్రవారం మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలి సభ్యత్వాన్ని కుడిది చలం గారికి ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమీర్ శెట్టి రామస్వామి, జిల్లా నాయకులు జడల సురేందర్ లు అందజేశారు. ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లాలో మున్నూరు కాపు సంఘం సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో అన్ని గ్రామాల్లో మున్నూరు కాపు సంఘం సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో కుల బాంధవులందరూ తమ పేర్లను నమోదు చేసుకొని సభ్యత్వాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమీర్ శెట్టి రామస్వామి, జడల సురేందర్ లతో పాటు కుడిది చలం, పుల్లెల కిరణ్, తోట చంద్రయ్య,మైదం కుమార్, రొడ్డ శ్రీనివాస్, రౌతు శివ, తోట శంకర్, కాశెట్టి తిరుపతి, పుప్పాల గట్టయ్య, కొప్పుల సునీల్, కొమ్ము నాగయ్య, పాల్గొన్నారు.

# కోల్ ఇండియా స్థాయి క్రీడలలో "సింగరేణి" పేరు నిలుపాలి

**-ఆర్జీ-3 ఎస్.ఓ.టూ. జీఎం రామ్మోహన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కోల్ ఇండియా స్థాయి క్రీడల పోటీలలో సింగరేణి పేరు నిలపాలని రామగుండం-3 ఏరియాఎస్. ఓ.టూ.జీఎం ఎం. రామ్మోహన్ అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఆర్.జి-3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ఇట్టి పోటీలను రామగుండం-3 ఏరియా ఎస్వోటుజీఎం ఎం.రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, బెల్లం శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్షా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# 9 కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్, రాంనగర్ లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ శుక్రవారం పలు కుటుంబాలను పరామర్శించారు. సీనియర్ నాయకుడు జక్కుల ఆశాలు కుమారుడు ఇటీవల మృతి చెందగా, దాంక లింగయ్య భార్య ఓదెమ్మ మృతిచెందగా, ఎరుకలి లింగయ్య అత్తమ్మ పోచమ్మ మృతిచెందగా, గడ్డం సదానందం భార్య రాజేశ్వరి మృతి చెందగా, కొండపర్తి రఘురాములు భార్య కమలమ్మ మృతి చెందగా, సీనియర్ నాయకులు పీట్ల రాజయ్య, పీట్ల రవి తల్లి సాయమ్మ మృతి చెందగా, యువజన నాయకుడు అల్లి రమేష్, సింగరేణి ఉద్యోగి అల్లి తిరుపతి తండ్రి అల్లి మల్లయ్య మృతి చెందగా, సీనియర్ నాయకులు ముక్కర శంకర్, ముక్కెర చిన్న గౌడ్ తండ్రి ముక్కెర లక్ష్మయ్య, తల్లి సుశీలమ్మ మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించారు. మాజీ వార్డు మెంబెర్ పంజా నర్మద అరుణ్ చెయ్యి విరిగగా పరామర్శించారు. గ్రామ అధ్యక్షుడు భాద్రపు ప్రశాంత్, బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి. సత్యనారాయణ,కాపారబోయిన భాస్కర్, మాజీ ఎంపీటీసీ ధర్ముల రాజా సంపత్, సందవేనా కుమార్,బర్ల శ్రీకాంత్, పెంచాల అభిలాష్,ముక్కెర.కుమార్,పబ్బా మొగిలి,జంగేటి కుమార్,బోగే సతీష్,ముక్కెర సతీష్,ముడుసు నరసయ్య, దాసరి మల్లి,జంగేటి సత్తయ్య,మండలి శంకర్,ముడుసు రమేష్, ధర్ముల సాయి చరణ్,బర్ల కుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసం...బీజేపీ రాస్తారోకో

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ 42% ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైనందున నల్ల బ్యాడ్జీలు ధరించి శుక్రవారం రాస్తారోకో చేశారు. రాష్ట్ర బిజెపి శాఖ పిలుపుమేరకు నిరసన తెలపడం జరిగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తెలంగాణ లో బీసీలకు స్థానిక సంస్థల ఎలక్షన్ లో 42% రిజర్వేషన్ అని కోర్టులో నిలబడని జీవో జారీ చేసి బీసీ కులాలను మోసం చేయడమే కాకుండా బీసీలను అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, సీనియర్ నాయకులు దండే లక్ష్మీనారాయణ, మట్ట శంకర్ బొంపల్లి మొండయ్య, ఇరువురాల పోశం, జంగాపల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, బర్ల సదానందం, పంతగాని విశ్వతేజ, పెద్దపెల్లి శ్యాంసుందర్, పిల్లి చంద్రయ్య, భానుచందర్,గుర్రాల సతీష్,గట్టు శ్రీనివాస్, భీమయ్య, పిడుగు రమేష్ పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యం తోనే సమాజం అభివృద్ధి

**- సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు**

**సూర్య, మెట్‌పల్లి**



ప్రతి ఒక్కరూ మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందు తుందని మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ. రోజు రోజుకి పెరుగుతున్న యాంత్రిక జీవితంలో ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యం కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మానసిక రోగులకు, వికలాంగులకు చట్టపరమైన అనేక హక్కులు ఉన్నాయని, వారిపై వివక్ష చూపితే చట్ట ప్రకారం శిక్షార్హులు అని వివరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హాఫీజ్, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# బీసీలను మోసగిస్తున్న కాంగ్రెస్

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



బీసీ వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసేందుకు కుట్ర పన్నుతుందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు గుండవేన స్వామి అన్నారు. శుక్రవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న తెలంగాణ బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ బీసీ బిల్లు పై హైకోర్టు విధించడం వెనుక కాంగ్రెస్ హస్తం ఉందని బీసీ వర్గాలను మోసం చేయాలని చూస్తే తాము ఊరుకోమని హెచ్చరించారు. బీసీలకు ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపార్.రాస్తారోకోలో టి ఆర్ పి నాయకులు కాసిపేట ఉదయ్,అద్దూరి గంగారాం,పోల్లసరి, రాజయ్య ,బొప్పు జాషువా,ఉమ్మల్ల రాజేందర్, న్యాతారి రాజశేఖర్,భూపల్లి ప్రసాద్,వల్ల సాయికృష్ణ నర్ల శ్రీనివాస్,ఇందారపు రాజయ్య ,కావ్వంపల్లి మారుతి గుండవేణ విగ్నేష్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాణ్యమైన రేషన్ బియ్యం అందేలా చర్యలకు ఆదేశాలు

**- రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు వోరుగంటి ఆనంద్**

**సూర్య, ఇల్లంతకుంట**

రేషన్ షాపుల ద్వారా నాణ్యమైన బియ్యాన్ని అందించేలా చర్యలు చేపడుతూ, ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు వోరుగంటి ఆనంద్ తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ ప్రజలకు రేషన్ షాపు ద్వారా నాణ్యమైన సన్న బియ్యం అందడం లేదన్న ఫిర్యాదుపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ స్పందించింది. కమిషన్ సభ్యులు ఒరుగంటి ఆనంద్ ఈ అంశంపై కేసు నమోదు చేసి, వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు.పెద్దలింగాపూర్ గ్రామ రేషన్ హక్కుదారులు చేసిన ఫిర్యాదును స్వీకరించిన వెంటనే రాజన్నసిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు లేఖ వ్రాశారు.డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ ఆఫీసర్స్ ద్వారా తక్షణమే విచారణ జరిపించాలని ఆదేశించారు.ప్రజా పంపిణీ పై అడిగే, పిర్యాదులు చేసే హక్కులు ప్రజలకు వున్నాయని ఫుడ్ కమిషన్ తెలిపారు.

# బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వం కపట ప్రేమ నటిస్తుంది

- రాజకీయ లబ్ది కోసమే బీసీ రిజర్వేషన్ డ్రామా - ఎన్నికలు నిర్వహించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకాదు.
- ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బీజేపీ అభ్యర్థులదే విజయం - గ్రామాల అభివృద్ధి గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్



సూర్య, రామడుగు

రామడుగు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిన్నటి దాకా ఎన్నికల డ్రామా నిర్వహించింది అని, వారిది బీసీలపై కపట ప్రేమ నటిస్తుందని అన్నారు. కేవల రాజకీయ లబ్ది కోసమే బీసీ రిజర్వేషన్లు అమలు చేసినట్టుగా నటించి తిరిగి వారి నాయకులతోనే హై కోర్ట్‌లో కేసులు వేపియ్యడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ డిక్లరేషన్ కి అన్ని పార్టీ లు సహకరించాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీయే ఒంటరి పోరాటం చేస్తుందని బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీసీ రిజర్వేషన్ లను కేంద్ర ప్రభుత్వం ఏనాడు వ్యతిరేకించలేదని, భారతీయ జనతా పార్టీ కూడా మద్దతు ప్రకటించిందని తెలిపారు. కేవలం వారి ప్రభుత్వం మీద ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఉందో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుస్తారో లేదో అని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక చిన్న ట్రయల్ వేసినట్టు ఉందని, వారి ప్రభుత్వం మీద, వారి అభ్యర్థుల మీద తీవ్ర వ్యతిరేకత ఉందని తెలుసుకొని ఎన్నికల పట్ల కాంగ్రెస్ పార్టీ వెనుకకు తగ్గినట్లు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బీజేపీ అభ్యర్థులదే విజయం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వనికి ఎన్నికలు నిర్వహించే ఆలోచన లేదని వారు తెలిపారు. గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసి కాంగ్రెస్ ప్రభుత్వం కుల రాజకీయాలు చేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, దళిత మోర్చా మండల అధ్యక్షులు సంటి జితేందర్, సీనియర్ నాయకులు జిట్టవేని అంజిబాబు, సూదగోని మహేష్ గౌడ్, కలిగేటి ఎల్లయ్య, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, మండల ఐటి సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్, బూత్ కమిటీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, నాగి లచయ్య, మాడిశెట్టి శ్రీసాయి, కోడూరి ప్రణయ్, కట్ట అనీల్ కుమార్, కొలిపాక రాజేష్, పురేళ్ల సన్నీ, కొలిపాక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫంక్షన్ హాల్స్‌లలో దొంగతనాలు చేస్తున్న మైనర్ బాలుడి అరెస్ట్

సూర్య, కరీంనగర్

గతంలో పలు దొంగతనాలు చేసి అరెస్ట్ అయి, వరంగల్ లోని జువైనెల్ హోమ్ కు వెళ్లిన కరీంనగర్ కు చెందిన మైనర్ బాలుడు మరల ఫంక్షన్ హాల్స్ నందు దొంగతనాలు చేస్తుండగా కరీంనగర్ రూరల్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేయడం జరిగింది. వివరాల్లోకి వెళ్తితే కరీంనగర్‌కు చెందిన మైనర్ బాలుడు, కరీంనగర్ రూరల్, ఎల్ఎండి కాలనీ , కరీంనగర్ వన్ టౌన్ పరిధిలలో ఉన్న ఫంక్షన్ హాల్స్ లలో ఫంక్షన్ జరుగుతుండగా ఫంక్షన్ హాల్ లోని డ్రెస్సింగ్ రూమ్ లోకి అందరు వాళ్ళ పనులలో బిజీ ఉండగా ప్రవేశించి బ్యాగ్‌లో, కవర్లలో ఉన్న బంగారు ఆభరణములను దొంగతనం చేసేవాడు. చిన్నా బాలుడు అయినందున ఎవరికీ అనుమానం రాదు కాబట్టి అదే అదునుగా పలు దొంగతనాలు చేయగా పోలీస్ వారు క్రితంలో అట్టి మైనర్ బాలుడు ని అరెస్ట్ చేసి జువైనెల్ హోమ్ కు పంపించనైనది. బయటకు వచ్చిన తరువాత కూడా అతని ప్రవర్తనలో మార్పు రాకుండా తేదీ 08-10-2025 రోజున శ్రీ లక్ష్మి సాయి బాంక్వెట్ హాల్ లోకి ప్రవేశించి వేణువంక కుమారస్వామికి చెందిన ఫంక్షన్ జరుగుతుండగా ఫంక్షన్ హాల్‌లోని డ్రెస్సింగ్ రూమ్ లోకి ప్రవేశించి ఫిర్యాది కూతురు యొక్క అందాజా నాలుగు గ్రాముల బంగారు కమ్మలు దొంగిలించి జరిగింది. అట్టి కమ్మలును అమ్మడానికి అట్టి బాలుడు తిరుగుతుండగా పట్టుకొని అట్టి వ్యక్తి నుండి కమ్మలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ సిఐ ఏ. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఫంక్షన్ హాల్స్ నందు ఫంక్షన్స్ చేసుకునే ప్రజలు, వారి వద్దనే వారి బంగారు ఆభరణములు ఉంచుకోవాలని డ్రెస్సింగ్ రూమ్ లలో పెట్టుకున్నప్పుడు రూమ్ కు తాళం వేసుకోవాలని, లేకుంటే ఒక వ్యక్తి రూమ్ లను గమనిస్తూ ఉండాలని సంబంధం లేని పిల్లలు కానీ పెద్దలు కానీ అట్టి రూమ్ వైపు వెళుతుంటే గమనించాలని కోరారు.

# యాసంగి పంటల సాగులో మెలకువలు పాటించాలి

- పోత్తూరు రైతులతో అవగాహన సదస్సులో ఏరువాక కేంద్ర శాస్త్రవేత్తలు




సూర్య, ఇల్లంతకుంట

రాబోయే యాసంగి పంటలపై మెలకువలు పాటించాలని రైతు విజ్ఞాన కేంద్రం (జిల్లా ఏరువాక కేంద్రం) శాస్త్రవేత్తలు సూచించారు. శుక్రవారం మండలంలోని పోత్తూరు గ్రామంలోని రైతువేదికలో కరీంనగర్ వారి ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా మహాత్మా జ్యోతిభా పులే వ్యవసాయ కళాశాల, కరీంనగర్ విద్యార్థులు రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శనతో పాటు యాసంగి పంటల ప్రణాళిక మీద రైతులతో శాస్త్రవేత్తల చర్చా గోష్ఠి కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు విజ్ఞాన కేంద్రం (జిల్లా ఏరువాక కేంద్రం), కరీంనగర్ శాస్త్రవేత్త డా. కె. మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంలో వస్తున్న అధునాతన సాంకేతిక విధానాలని అందిపుచ్చుకోవాలని సూచించారు. రాబోయే యాసంగిలో రైతులందరూ పంటల సాగులో శాస్త్రవేత్తల చెప్పే మెళకువలు పాటించాలని కోరారు. వ్యవసాయ పరిశోధన సంచాలకులు డాక్టర్ బి. రాంప్రసాద్ మాట్లాడుతూ రైతులందరూ మారుతున్న వాతావరణానికి అనుగుణంగా పంటల సరళిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలిపారు. మార్కెట్లో ధరలకనుగుణంగా పంటలను సాగు చేసినట్లయితే రైతులాభివృద్ధి సాధిస్తారన్నారు. మహాత్మా జ్యోతిబాపులే వ్యవసాయ కళాశాల కరీంనగర్, అసోసియేటెడ్ డీన్ డాక్టర్ వి. నరసింహా రెడ్డి మాట్లాడుతూ పంటల మార్పిడి, యాజమాన్య పద్ధతులపై రైతులకు సూచనలు చేశారు. రైతులందరూ శాస్త్రవేత్తల సూచనలు తప్పకుండా పాటిస్తూ అధిక దిగుబడులు పొందాలని సూచించారు. డా. ఇ. ఉమారాణి, వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి విడుదలైన వంగడాల గురించి తెలిపారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్త డా. హరి కృష్ణ, యాసంగిలో ఆరుతడి పంటల సాగు, ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. డా. ఎమ్. రాజేంద్రప్రసాద్ వివిధ పంటలలో చీడపీడల గురించి తెలిపారు. వ్యవసాయ ప్రదర్శనలో భాగంగా గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం విద్యార్థులు, వ్యవసాయ ప్రదర్శనలు ఏర్పాటు చేసి వాటి ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ సౌమ్య, కీర్తి, శ్రీజ, మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి, ఏఇఓలు లలిత, రవళి, అర్చన, ఉత్తమ రైతులు రవీందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, అజయ్, రాకేష్ విద్యార్థినిలు, రైతులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై దాడి

సూర్య, కోరుట్ల టౌన్.

నాగుల్ పేట గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం బర్ల కొట్టం వద్ద ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు జగిత్యాల సిసిఎస్, కోరుట్ల పోలీసులు ఆకస్మిక దాడి చేసి అట్టి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 4460/-రూపాయల నగతు, ఐదు సెల్ ఫోన్లు స్వాదిన పరచుకొని కేసు నమోదు చేశారు.

## రాజన్న లడ్డు దుర్వాసనపై ఎఫ్ఎస్ఓకు పిర్యాదు

సూర్య, వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రసాదం లడ్డూలు దుర్వాసనతో పాటు బూజు పట్టిన లడ్డులు అమ్ముతున్నారని రాజన్న సిరిసిల్ల జిల్లా ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులకు జంగేటి సంజీవ్ అనే వ్యక్తి శుక్రవారం పిర్యాదు చేశాడు. దీంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు లడ్డు నమూనాను సేకరించి, నివేదిక కోసం పంపించారు.

## 103 గ్రాముల గంజాయి పట్టివేత

- ముగ్గురు యువకుల అరెస్టు

సూర్య, ఇల్లంతకుంట

మండలంలోని చింతలకుంటపల్లి గ్రామ శివారులోని చెరువు కట్ట వద్ద విక్రయించేందుకు వచ్చిన ముగ్గురు యువకుల వద్ద 103 గ్రాముల గంజాయిని స్వాధీనపర్చుకొని కేసు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి తెలిపారు. శుక్రవారం ఎస్సై సిరిసిల్ల అశోక్ కు నమ్మదగిన సమాచారం మేరకు మాటు వేసి గంజాయి అమ్ముటకు వచ్చిన మండల పరిధిలోని అనంతగిరి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు రెడ్డి రాకేష్ రెడ్డి, ఉప్పుల ప్రణీత్ రెడ్డి, మాసం మనీష్ కుమార్‌లను పట్టుకొని వారి వద్ద నుండి 103 గ్రాముల గంజాయిని పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి స్వాధీన పరుచుకున్నారు. ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ రెండవ ఎస్సై జి.లక్ష్ పతి కేసు నమోదు చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

సూర్య, రామడుగు




లయన్స్ క్లబ్ గోపాల్ రావు పేట వారి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి హాస్పిటల్ వారి సహకారంతో కంటిటెక్నిషన్ ప్రభాకర్ సారథ్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 82 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 34 మందిని ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి కంటిఆసుపత్రికి బస్సులో తరలించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా వైస్ గవర్నర్ 1 మోర భద్రేశం అధ్యక్షులు రాపల్లి శ్రీనివాస్, సెక్రెటరీ పాకాల మోహన్, కోశాధికారి గొడుగు అంజి యాదవ్, జోన్ చైర్మన్, కర్ర ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ కర్ర శ్యాం సుందర్ రెడ్డి డైరెక్టర్స్ ముదుగంటి రాజిరెడ్డి, చాడ దామోదర్ రెడ్డి, కోట్ల మల్లేశం, ఎడవెల్లి రాజిరెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, మూల అనంతరెడ్డి, ఒడ్నాల శ్రీనివాస్, ముదుగంటి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## కమాన్ పూర్‌లో మున్నూరు కాపు సంఘం సభ్యత్వం

సూర్య, సెంటినరీ కాలనీ



కమాన్ పూర్ మండల కేంద్రంలోని బాపూజీ నగర్‌లో శుక్రవారం మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలి సభ్యత్వాన్ని టెక్కం కుమార్ కు ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమీర్ శెట్టి రామ స్వామి, జిల్లా నాయకులు జడల సురేందర్ లు అందజేశారు. ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లాలో మున్నూరు కాపు సంఘం సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో అన్ని గ్రామాల్లో మున్నూరు కాపు సంఘం సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో కుల బాంధవులందరూ తమ పేర్లను నమోదు చేసుకొని సభ్యత్వాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కటకం రవీందర్, కటకం నారాయణ, గుమ్మడి శ్రీనివాస్, బోనాల సత్యనారాయణ, దండే కనక రత్నం, ఆకుల సత్యం, గుమ్మడి వెంకన్న, చిందం తిరుపతి, గోపాల కొమురయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌కు భారత్ సురక్ష సమితి సన్మానం

సూర్య, జగిత్యాల టౌన్



యువ న్యాయవాది జగిత్యాల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సిరిపురం మహేంద్ర నాథ్ జగిత్యాల మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్గా ఎన్నికైనందున స్థానిక మార్కండేయ దేవాలయంలో భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి సన్మాన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, చెట్ల గంగాధర్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ రాజకీయంగా ఇంకా ఉన్నత పదవులు పొందాలని ప్రజా సమస్యలు విషయంలో ముందుండాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు జి ఆర్ గంగాధర్, కార్యదర్శి గాదాసు రాజేందర్, బండారి మల్లికార్జున్, బొందుకూరి శ్రీనివాస్ చారి, కొత్తకొండ బాలన్న, వేముల దేవరాజం కె ఆర్ కృష్ణ, చిలుక రాజన్న, మేడంపెల్లి గంగాధర్, నరేందుల శ్రీనివాస్, సిరిపురం గంగారాజం, వడ్డేపల్లి మురళి పాల్గొన్నారు.

# పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**సూర్య జూలపల్లి**

ఆరోగ్యవంతమైన సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం నిర్వహణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రతి సంవత్సరం నెల రోజుల పాటు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించి ఆరోగ్యవంతంగా ఉండడం కోసం తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్నారు. పోషణ మాసాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం బాలింతలు, గర్భిణీలు,



చిన్నారుల తల్లులకు పౌష్టికాహారం,ఆహారపు అలవాట్ల మార్పుల గురించి అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించారు. ముఖ్యంగా వంట నూనె తక్కువ మోతాదులో వాడాలని,చక్కెర తగ్గించాలన్నారు. చిరుధాన్యాలు, తృణధాన్యాలతో కూడిన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. చిన్నారులు,గర్భిణులు, బాలింతలు, కౌమారదశ బాలికల్లో పోషకాహార లోపాన్ని నివారిస్తే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకుంటే మాతా శిశు మరణాలను పూర్తిస్థాయిలో తగ్గించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు వ్యక్తిగత శుభ్రతను పాటించాలని పేర్కొన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు కుట్ర

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి అడ్డుకునేందుకు రెడ్డిలు కుట్ర లు పన్నుతున్నారని బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ల ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లు పై స్టే వచ్చేలా రెడ్డి సంఘం నాయకులు కోర్టులో కేసులు వేశారని అన్నారు. బీసీ రిజర్వేషన్ పెంచకుండా రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టులను వేదికగా చేసుకుని అడ్డుకుంటున్నారని విమర్శించారు. బీసీ వ్యతిరేక తీర్పునకు కారణమైన అన్ని పార్టీలు, సంఘాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. బీజేపీ నాయకులు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గారికి 42% బీసీ రిజర్వేషన్ల బిల్లును అమోదింపచేసేందుకు ఒక్కసారి కూడా ప్రయత్నించలేదని, పైగా కొంతమంది ఆ పార్టీ కి చెందిన రెడ్డి నాయకులు బీసీలకు వ్యతిరేకంగా తెరచాటుగా పని చేసారని విమర్శించారు. బీసీ ద్రోహుల పేర్లు త్వరలోనే బహిరంగగా ప్రకటించి వారిని సామాజికంగా బహిష్కరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చర్లపల్లి సురేష్ గౌడ్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్, పెద్దపల్లి మండల అధ్యక్షుడు సింగారపు రవి కుమార్ యాదవ్, ఓదెల మండల అధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్‌లో రోడ్డు ప్రమాదం

- ముస్తఫా నగర్ యువకుడు మృతి
- శోకసముద్రంలో మృతుడి కుటుంబం
- డెడ్ బాడీని స్వదేశానికి తీసుకురావాలని కోరుతున్న కుటుంబికులు

**సూర్య గంభీరావుపేట**



ఉన్న ఊరిలోఉపాధి కరువై సరైన పనిలేక కుటుంబ పోషణకై గల్ఫ్ బాట పట్టిన ఓ యువకుడిని రోడ్డు ప్రమాదం కబలించింది. కుటుంబీకుల వివరాల ప్రకారం..రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన దోమకొండ శ్రీకాంత్ యాదవ్(26) అనే యువకుడు గ్రామంలో సరైన పని లేక కుటుంబ పోషణ కొరకు అప్పుచేసి ఐదు నెలల క్రితం దుబాయ్ వెళ్ళాడు.ఈ నెల 4న అక్కడ రోజు మాదిరిగానే పనికి వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఈనెల 7న మృతి చెందాడు. శ్రీకాంత్ మృతి చెందినట్లు అక్కడున్న స్నేహితులు గురువారం రాత్రి కుటుంబ సభ్యులకు తెలపడంతో కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. మృతుడికి పెళ్లి కాలేదు. శ్రీకాంత్‌కు తల్లి చంద్రవ్వ తండ్రి దేవయ్యలు ఉన్నారు. అప్పులు చేసి కొడుకును గల్ఫ్‌కు పంపించామని, చివరి చూపు కోసం డెడ్ బాడీని త్వరగా స్వగ్రామానికి తెప్పించాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## సమస్యల పరిష్కారానికి బలమైన వేదికగా యూనియన్ ఉండాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (ఐ.ఎన్.టీ.యూ.సీ) ఆధ్వర్యంలో ఓసీపీ-1 వర్క్‌షాప్‌లో సభ్యత్వ నమోదుకు సంబంధించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం ముఖ్య అధితిగా విచ్చేసిన సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి నేతృత్వంలో జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఐఎన్టియుసి యూనియన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా కార్మికుల సంఘటిత శక్తిని మరింత పెంచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ప్రతి కార్మికుడికి అర్హతైన ప్రతినిధిత్వం అందించేందుకు, సమస్యల పరిష్కారానికి బలమైన వేదికగా ఐఎన్టియుసి యూనియన్ నిలుస్తుందన్నారు. యువ కార్మికులు ముందుకు వచ్చి సంఘంలో చురుకుగా పాల్గొనాలి. సమష్టిగా పోరాడితేనే విజయం సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి దాస్, సెంట్రల్ కార్యదర్శి గడ్డం తిరుపతి, మైన్ పీట్ సెక్రటరీ సదానందం,వెంకటస్వామి, ప్రవీణ్ రెడ్డి, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిచేసిన వారిని శిక్షించాలి

- జాతీయ మాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం

**సూర్య గంభీరావుపేట**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డిఆర్ గవాయిపై దాడికి ప్రయత్నించిన లాయర్ ను వెంటనే బార్ కౌన్సిల్ నుండి తొలగించి మెంబర్షిప్ రద్దుచేసి అతనిపై వెంటనే ఎస్సీ ఎస్సీ అట్రసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు.గంభీరావుపేట మండల కేంద్రంలోని పాటిరాజం విగ్రహం ముందు స్థానిక నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.వారు మాట్లాడుతూ,సిజెఐ మీద దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ దాడి రాజ్యాంగం పై దాడిగా భావించాలని ఇలాంటి మతోన్మాదులపై దేశద్రోహం చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని చంద్రం డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్కం బాబు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు టేకుమల్ల బాలయ్య తోడేటి సుదర్శన్ టేకుమల్ల రాజు దోసల శంకర్ జీడి వెంకటేష్ ఏడ బోయిన శ్యాంసుందర్ టేకుమల్ల చక్రధర్ గాదం సంకీర్తన్ దుబాసి సతీష్ టేకుమల్ల చరణ్ బండ భాను బండ నిహాల్ గాదం హర్షవర్ధన్ దోసల ఉదయ్ బరిగేల సాత్విక్ దార బాల్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వర్గాల రిజర్వేషన్ హక్కుకు కాంగ్రెస్ అండగా నిలుస్తుంది

- ఆర్జీ-3 ఏరియా ఐ.ఎన్.టీ. యూ.సీ సోషల్ మీడియా ఇంచార్జ్ మారుతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్రంలోని బీసీ వర్గాల పక్షాన, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉటుందని ఆర్జీ-3 ఏరియా ఐ.ఎన్.టీ. యూ.సీ సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల మారుతి యాదవ్ అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీ ఓ- 9 పై హైకోర్టు తాత్కాలిక స్టే ఇచ్చిన విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ అనేది కేవలం రాజకీయ నిర్ణయం కాదు, ఇది దశాబ్దాలుగా హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి గుర్తింపన్నారు. ఈ నిర్ణయాన్ని న్యాయస్థానం తాత్కాలికంగా నిలిపివేసిన తీర్పు కొంత నిరాశ కలిగించే విషయం అయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర పరిశ్రమల ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి నాయకత్వంలో హైకోర్టు స్టే కు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం పూర్తి స్థాయిలో లీగల్ ప్రిపరేషన్ చేసి, అత్యవసరంగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసి బీసీలకు న్యాయం చేస్తారని నమ్మకం ఉందన్నారు. బీసీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

## సుందరగిరిలో అదుపుతప్పి దగ్ధమైన కారు

- ముగ్గురు యువకులకు త్రూటిలో తప్పిన ప్రాణాపాయం

**సూర్య చిగురుమామిడి**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ పరిధిలోని పెసరుపల్లె మూలమలుపు వద్ద శుక్రవారం రాత్రి ఏడున్నర గంటల సమయంలో కారు అదుపుతప్పి దగ్ధమైంది.వివరాల్లోకి వెళితే జనగాం నుండి కొండగట్టుకు టీజీ25, 8510 అనే నెంబర్ గల కియా కారులో ముగ్గురు వెళ్తున్నారు.పెసరుపల్లె ఇండ్ల సమీపంలోని మూలమలుపు వద్ద అతివేగంతో వచ్చి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టారు.దీంతో షార్ట్ సర్క్యూట్ జరిగి కారు దగ్ధమైనట్లు అక్కడ చూసిన పలువురు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులో నుండి పొగలు రావడంతో మానవతా దృక్పథంతో స్పందించిన వాహనదారులు వెంటనే కారు డోర్లను పగలగొట్టి వారిని అందులో నుండి బయటకి తీశారు.దీంత త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. సమాచారం అందుకున్న చిగురుమామిడి ఏఎస్ఐ వీర తిరుపతి తమ సిబ్బందితో హుటాహుటిన అక్కడకు చేరుకొని ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేసి దగ్ధమవుతున్న కారును చల్లార్చారు.ఈ ఘటనలో కారు పూర్తిస్థాయిలో దగ్ధమైంది. దాదాపు 8నెలల క్రితం కియో కారును ప్రశాంత్ కొనుగోలు చేసినట్లు తెలిసింది.కారు ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణహాని జరగకపోవడంతో అటు పోలీసులు ఇటు ప్రయాణికులు అటు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కారులో ఉన్న ముగ్గురు యువకులు మద్యం మత్తులో ఉన్నారా, లేదా అన్న వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.

## కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు 277 పెండింగ్ చలాన్ల మోటార్‌సైకిల్ స్వాధీనం

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు ఐదు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న 277 ట్రాఫిక్ చలాన్లు కలిగిన మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. వాహనంపై మొత్తం రూ. 79,845 జరిమానా బకాయి ఉంది. ఈ తనిఖీ సిక్కు వాడి ప్రాంతంలో ఉదయం 11 గంటలకు జరిగి, వాహనాన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాహనం నడుపుతున్న వ్యక్తి కరీంనగర్ గోదాం గడ్డకు చెందిన అబ్దుల్ ఖయ్యూమ్ (37)గా గుర్తించబడినట్లు పోలీసులు తెలిపారు. పెండింగ్ చలాన్లలో ఎక్కువ భాగం హెల్మెట్ లేకుండా (254), ఫేస్ మాస్క్ లేకుండా (10), ట్రిపుల్ రైడింగ్ (7), సెల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ (2) వంటి ఉల్లంఘనలు ఉన్నవి.అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) యాదగిరిస్వామి మాట్లాడుతూ“ఇంత పెద్ద మొత్తంలో చెల్లించని జరిమానాలు ట్రాఫిక్ నియమాలను తీరని విధంగా అనుసరించడాన్ని చూపుతున్నాయి. వీటిని తీవ్రంగా పరిగణించి, బకాయి మొత్తం వసూలు చేయడానికి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అన్ని వాహన యజమానులు తమ పెండింగ్ చలాన్లు వెంటనే తనిఖీ చేసి క్లియర్ చేసుకోవాలి” అని హెచ్చరించారు.

## జువ్వాడి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**సూర్య కోరుట్ల రూరల్**

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ జువ్వాడి నర్సింగ రావు సమక్షంలో కోరుట్ల మండలం మాదాపూర్ మాజీ సర్పంచ్ గణేష్ బిజెపికి రాజీనామా చేసి దారిశెట్టి గణేష్ ఇరువది అయిదు మంది అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మెట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు కార్యకర్తలకు కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ గృహాలు పొట్ల ఆకర్షితులై నీర్ణయాల పట్ల సంక్షేమ పథకాలు పట్ల ముఖ్యంగా నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు కృష్ణారావు నాయకత్వం పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లువారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజి రెడ్డి, కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్య నారాయణ ,మున్సిపల్ మాజీ చైర్మన్ వేణు గోపాల్,మాదాపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు చేకూరి కృష్ణారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ పడాలచ్చయ్య,దాసరి రాజేష్ పాల్గొన్నారు.